www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20
కరీంనగర్
ఆదివారం ○ 31-12-2017



విన్నర్ ట్రోఫీతో రంగారెడ్డి జట్టు

ముగిసిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలు

ఓవరాల్ ఛాంపియన్‌గా రంగారెడ్డి.. రన్నరప్‌గా హైదరాబాద్

8లో ◆ కరీంనగర్ స్పోర్ట్స్



సభలో మాట్లాడుతున్న మంత్రి ఈటల



సభకు హాజరైన ప్రజలు

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

సస్పెన్షన్ బ్రిడ్జి

తెలంగాణకే మణిహారం

- సీఎం కేసీఆర్ జిల్లా రుణం తీర్చుకుంటున్నారు..
- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- జిల్లాను నంబర్‌వన్ స్థానంలో నిలుపుతాం... : మంత్రి ఈటల రాజేందర్

మానేరు సస్పెన్షన్ బ్రిడ్జి తెలంగాణకే మణిహారంగా నిలుస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం ఆయన మానేరు నదిపై నిర్మిస్తున్న సస్పెన్షన్ బ్రిడ్జి, నాలుగు వరుసల రహదారి పనులకు రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకతీతంగా జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్నామన్నారు. ఉద్యమసమయంలో వెన్నుదన్నుగా నిలిచిన కరీంనగర్ జిల్లాకు ముఖ్యమంత్రి ఏది అడిగినా కాదనకుండా ఇస్తున్నారన్నారు. రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ కరీంనగర్ అంటే ముఖ్యమంత్రికి ఎనలేని అభిమానమని, అందుకే జిల్లాకు అధికంగా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు.

◆ కరీంనగర్ టౌన్, టవర్‌సర్కిల్ 16లో



బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరావు పక్కనే మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

స్వచ్ఛ సర్వేక్షణ్ రన్ అదిరెన్...





రన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఈటల

- పాల్గొన్న దాదాపు మూడు వేల మంది విద్యార్థులు
- ప్రారంభించిన మంత్రి ఈటల
- విజేతలకు బహుమతులందించిన మేయర్, కమిషనర్

20లో ◆ కరీంనగర్ స్పోర్ట్స్

పలువురు ఎస్ఐలకు పదోన్నతి, బదిలీలు

3లో

సాహిత్య, సాంస్కృతిక

రంగాల్లో ఖ్యాతి..

కవిత్వం, కళల్లో 2017లో అద్భుత ప్రగతి





వాసాల నర్సయ్యకు కేంద్ర బాల సాహిత్య అకాడమీ అవార్డు ప్రదానోత్సవం (ఫైల్)

16లో ◆ కరీంనగర్ కల్చరల్

ఆంధ్రజ్యోతి
2
ఆదివారం 31, డిసెంబరు, 2017
ఆదివారం ప్రత్యేకం SUNDAY SPECIAL
www.andhrajyothy.com



కొదురుపాక గ్రామబోర్డు, ఊరుకిదారి

ఒక ఊరి కథ

మూడు జాముల కొదురుపాక

● గుట్టల మధ్య కుగ్రామం ● గ్రామానికి నాలుగు దిక్కులా గుట్టలు

● సూర్యోదయం, సూర్యాస్తమయాల్లో తేడాలు



గొల్లగుట్టపైన వెలసిన కోనేరు

సుల్తానాబాద్, డిసెంబరు 30: ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి ఇలా నాలుగు జాములు ఉంటాయి. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామస్తులు మూడు జాములకే పరిమితమవుతున్నారు. గ్రామం చుట్టూ పెద్దపెద్ద గుట్టలు ఉండటం వల్ల ఇలా జరుగుతోంది. దాదాపు 2వేల లోపు జనాభా గల ఈ గ్రామంలో సూర్యోదయం, సూర్యాస్తమయాల్లో తేడాలతో మూడు జాముల కొదురుపాకగా పేరొచ్చింది. గ్రామంలో గంట ఆలస్యంగా సూర్యోదయం అవుతుంది. మధ్యాహ్నం 3, 4 గంటలకే చీకటి అలుముకుంటుంది. గ్రామానికి నాలుగు వైపుల ఎత్తైన గుట్టలు ఉన్నాయి. తూర్పున గొల్ల గుట్ట, పడమర రంగనాయకుల గుట్ట, దక్షిణాన పాము గుట్ట, ఉత్తరాన నంబులాద్రి గుట్టలు ఉన్నాయి. గుట్టల మధ్యలో గ్రామం ఉంది. సాయంత్రం 3,4గంటలకే చీకటి అవుతుండడంతో గ్రామస్తులు తమ ఇండ్లలో దీపాలు వెలిగించుకోవడం, మరి కొందరు లైట్లు వేసుకుంటారు. ఇంకొందరు టార్చ్ లైట్‌లతో తమ పనులు చేసుకుంటారు.

● ఒక్కొక్క గుట్టకు ఒక్కో ప్రత్యేకత

కొదురుపాక గ్రామంలో నాలుగు దిక్కుల ఉన్న గుట్టలకు ప్రత్యేకతలు ఉన్నాయి. సుల్తానాబాద్ నుంచి కొదురుపాకలో ప్రవేశించడానికి ముందే దక్షిణం వైపున పాముబండ గుట్ట కనిపిస్తుంది. ఈ గుట్టపైన గొర్రెలను మేపడానికి కాపరులు వెళ్లేవారు. పెద్దపాము వాటిని మింగేసేదని దాంతో గొర్రెల కాపరి గొడ్డలితో పామును నరికి ముక్కలు ముక్కలుగా చేయడంతో గొడ్డలి వేటు పడినట్లు ఈ గుట్ట అగుపిస్తుంది. గుట్టపైన ఇప్పటికినీ గొల్లవాడి ఆకృతి, గొడ్డలి, మేకల ఆనవాళ్లు రాతి బండల రూపంలో అగుపిస్తాయి. గుట్టపై కొండచిలువలు, పాములు ఉండటంతో దీనికి పాముగుట్టగా పేరు వచ్చింది.

ఇక పడమర వైపు ఉన్న రంగ నాయకుల గుట్ట ఎత్తుగా ఉంటుంది. వెనకకు మెట్ల మార్గం, గుహ ఉండి ఆ గుహలో లక్ష్మీనరసింహస్వామి వెలసిఉన్నాడు. యేటా తొలిఏకాదశినాడే ప్రజలు గుట్టపైకి వెళ్లి స్వామి దర్శనం చేసుకుంటారు. మిగతా రోజుల్లో ఆ గుహ దరిదాపుల్లోకి ఎవరు పోరు. ఆ గుహ కిందనే రాజు కుర్చీగా పేరొందిన రాతి కట్టడం ఉంది. గుట్ట పైన సహజ సిద్ధమైన కోనేరు ఏర్పడింది. ఏ కాలమైనా ఈ కోనేరులో నీరు ఉంటుంది. కోనేరులో చెంబు వేస్తే గుట్ట కింద ఉన్న ఎల్లమ్మ బావిలో తేలుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

తూర్పువైపు ఉన్న గొల్లగుట్టపైన యాదవులు నివాసం ఏర్పరుచుకొని ఉండటం వల్ల దానికి ఆపేరు వచ్చింది. ఈ గుట్టపైన సహజంగా ఏర్పాటైన కోనేరు ఉంది. ఇక ఉత్తరం వైపున నంబులాద్రి గుట్ట దక్షిణ భారత దేశంలోనే పేరుగాంచిన నర్సింహస్వామి క్షేత్రంగా నిలిచింది.



నంబులాద్రి స్వామి ఆలయం

గంట ఆలస్యంగా సూర్యోదయం

● శేఖర్ యువకుడు,కొదురుపాక



మా గ్రామానిడి మూడు జాములు ఉండడం ప్రత్యేకత. అదే తమ గ్రామ పేరుకు జతగా నిలిచి మూడుజాముల కొదురుపాకగా పేరుతెచ్చుకొంది.

దేవాలయాల ప్రత్యేకతలు



● గురుమూర్తి పూజారి, కొదురుపాక

శాతవాహన కాలం నాటి శివాలయం ఈ గ్రామ ప్రత్యేకత. ఇందులో సుబ్రహ్మణ్యస్వామి కూడా నెలకొని ఉన్నాడు. శిథిలా వస్థలో ఉన్న ఈ దేవాలయాన్ని జీర్ణోద్దరణ చేశారు. పూజలు, ప్రత్యేక కార్యక్రమాలతో భక్తుల ఆదరణను చూరగొంటుంది. సూర్యకిరణాలు నేరుగా గర్భాలయంలోని శివ లింగంపై పడటం విశేషం.

ప్రకృతి అందాలు గ్రామం సొంతం

● దేవరనేని మోహన్ రావు, కొదురుపాక

కొదురుపాక ప్రాంతం ప్రకృతి అందాలకు నిలయంగా ఉంది. చుట్టూ 4 కొండలతోపాటు సమ్మక్క కొండ కలుపుకొని 5 కొండలు ఉన్నా యి. దీంతో పచ్చని చెట్లతో, అడవి పూల మొక్కలు, పండ్ల చెట్లుతో కళకళలాడుతుంది. దీనికి తోడు ప్రసిద్ధి చెందిన నంబులాద్రి స్వామి దేవాలయం వేలాదిమంది భక్తులు దర్శించు కోవడంతో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. గుట్టల నడుమ గ్రామం ఉండటం వల్ల నాలుగో జామును ఇక్కడి ప్రజలు చూడలేకపోతున్నాం.



పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి కృషి

● పొన్నమనేని బాలాజీరావు, కొదురుపాక

కొదురుపాక ప్రాంతాన్ని పర్యాట క ప్రాంతంగా అభివృద్ధి పరిచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలి స్తుంది. చుట్టు ఉన్న గుట్టలు వాటి పరిసర ప్రాంతాలను పార్కులు, తోటలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి గుట్ట ప్రత్యేక ఆకారాలతో పర్యాటకులను విశేషంగా ఆకర్శిస్తాయి. నంబులాద్రి స్వామి ఆలయంతో పాటు గ్రామంలో ఉన్న అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉంది.




భాషాభిమానంతో ఎదుగుతున్న బాలకవులు

● సోపాల మాసపత్రిక ద్వారా కవితలు



ఇల్లంతకుంట, డిసెంబరు 30 : కుక్కపిల్ల, అగ్గిపుల్ల, సబ్బు బిల్ల కాదేది కవితకు అనర్హం అన్న మహాకవి శ్రీశ్రీ మాటలను ఆదర్శంగా తీసుకొని ఈ బాలకవులు ముందుకు సాగుతున్నారు. తాము నిత్యం చూసిన సంఘటనలను తమ మాటల ద్వారా కవితల రూపంలోకి మారుస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉ పాధ్యాయుడిగా పనిచేస్తున్న అవారి అశోక్ సారధ్యంలో నడుస్తున్న సోపాల సాహిత్య మాసపత్రికలలో తాము రాసిన వాటిని చూసుకొని అబ్బురపడుతున్నారు.తెలుగుభాషలో మెలకువలు నేర్చుకుంటూ ముందుకు పోతున్నారు.



సోపాల సాహితీ మాసపత్రికలు

అమ్మప్రేమపై కవిత రాశా

● రమ్య పదో తరగతి



సృష్టిలో తియ్యనైనది అమ్మ ప్రేమ, పిల్లలపై అమ్మ కనబర్చే ప్రేమను కవితగా రాశా. సోపాల సాహిత్య పత్రికలో స్నేహం గురించి, మత్తు పదార్థాల వల్ల ఎలాంటి పర్యవసనాలు జరుగుతున్నాయో వివరించే ప్రయత్నం చేశాను. తెలుగుభాషను అభివృద్ధి చేసుకునే అవకాశం కలిగింది.

కాకి జీవితంపై రాశా : అనూష, పదో తరగతి

ఆపద సమయంలో కాకులు ఏలా సంఘీభావంగా ఉంటాయో వివరించే ప్రయత్నం చేశాను. ప్రభుత్వం చేపట్టిన హరిత హారం, అమ్మమాట మొదలైన కవితలు రాయడం వల్ల పాఠశాలలో ప్రత్యేక గుర్తింపు కలిగింది. ఆశోక్ సార్ సూచనలు పాటిస్తూ ముందుకు పోతున్నాం



వలసపోయిన రైతుల కష్టాలపై

● నవత, పదో తరగతి

వ్యవసాయం అప్పులు మిగల్చడంతో వలసపోయి రైతు ఎదుర్కొన్న ఇబ్బందులపై కవిత రాసా. పిల్లలపై నాన్నలు కనబర్చే ప్రేమను కవిత రూపంలో వివరించాను. సోపాల పత్రిక ద్వారా తెలుగుభాషపై అభిమానం ఏర్పడింది. కవితలే కాకుండా కథలు, బొమ్మలు కూడా సోపాలలో వస్తుంటాయి.



ఎస్ఐలకు పదోన్నతి బదిలీలు

కరీంనగర్ క్రైం, డిసెంబరు 30 : జిల్లా పోలీసు శాఖలో సబ్ఇన్స్పెక్టర్(ఎస్ఐ)గా పని చేస్తున్న పలువురికి సర్కిల్ ఇన్స్పెక్టర్(సీఐ)గా పదోన్నతి, బదిలీలు కల్పించారు. నార్త్జోన్ ఐజీ వై నాగిరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఐదో జోన్లో 2007, 2009 ఎస్ఐ బ్యాచ్లకు చెందిన 74 మందికి సీఐగా పదోన్నతులు కల్పించారు. 5వ జోన్లో పని చేస్తున్న 174 ఎస్ఐలకు పదోన్నతి కోసం జాబితాను డీజీపీ కార్యాలయనికి పంపించగా కొందరిని ఇంటలిజెన్స్ క్లియరెన్స్లో జాబితా నుంచి తొలగించగా 74 మంది ఎస్ఐలకు మాత్రమే సీఐగా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేశారు. మిగతా ఎస్ఐలకు కూడా త్వరలో పదోన్నతి బదిలీలు జరగనున్నట్లు సమాచారం. అలాగే ఎస్ఐల పదోన్నతులతో ఖాళీ అయిన స్థానాల్లో ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా పదోన్నతి పొందినవారితో పాటు విఆర్లో, పోస్టింగ్ల కోసం ఎదురుచూస్తున్న మరి కొందరితో భర్తీ చేయనున్నట్లు సమాచారం. కరీంనగర్ పోలీసు కమిషనరేట్లోని మానకొండూర్ పోలీసు స్టేషన్ హౌజ్ ఆఫీసర్(ఎస్హెచ్వో)గా సర్కిల్ఇన్స్పెక్టర్కు అప్గ్రేడ్ చేశారు. కమిషనరేట్లోని నియోజకవర్గ హెడ్క్వార్టర్స్ ఠాణాలను అప్గ్రేడ్చేస్తున్న క్రమంలో మానకొండూర్ ఠాణాను అప్గ్రేడ్ చేశారు. ఇప్పటి వరకు మానకొండూర్ ఠాణా ఎస్హెచ్వోగా ఎస్ఐ పనిచేయగా ఇప్పుడు అప్గ్రేడ్ కావటంతో ఎస్హెచ్ఓగా సీఐ పోస్టు మంజూరు అయింది.

శనివారం ఎస్ఐల పదోన్నతి బదిలీలలో మానకొండూర్ ఎస్ఐ ఇంద్రసేనను బదిలీ చేసి గన్నేరువరం ఎస్ఐగా పని చేస్తున్న బిల్లా కోటేశ్వర్కు మానకొండూర్ సిఐగా పోస్టింగ్ ఇచ్చారు. కమిషనరేట్లో ఇప్పటి వరకు కరీంనగర్ 1, 2, 3టౌన్లతో పాటు కరీంనగర్ ట్రాఫిక్ ఠాణా, కరీంనగర్ మహిళ ఠాణా, జమ్మికుంట టౌన్, హుజురాబాద్ టౌన్లు మాత్రమే సీఐ ఎస్హెచ్వోగా ఉన్నారు. తాజాగా మానకొండూర్ ఠాణాను కూడా ఎస్హెచ్ఓగా అప్గ్రేడ్ చేశారు. పోలీసు కమిషనరేట్ ఏర్పాటు తరువాత పోలీసు ఠాణాలు సీఐ ఎస్హెచ్వోగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

ఈ మేరకు ఎల్ఎండీ, మరి కొన్ని ఠాణాలను కూడా అప్గ్రేడ్ కోసం పోలీసు కమిషనరేట్ కార్యాలయం నుంచి డీఐజీ కార్యాలయనికి ఇప్పటికే ప్రతిపాదనలు వెళ్లాయి. ప్రస్తుతం మానకొండూర్ ఠాణా ఒక్కటే అప్గ్రేడ్ కాగా మిగతావి మరి కొద్ది రోజుల్లో అప్గ్రేడ్ కానున్నాయి. కరీంనగర్ పోలీసు కమిషనరేట్లో మూడు పోలీసు సబ్డివిజన్లు, 4 సర్కిళ్లు ఉండగా వీటి పరిధిలో 21 పోలీసు ఠాణాలుండగా ఇందులో 18 ఠాణాలు మాత్రమే లా అండ్ ఆర్డర్ ఠాణాలున్నాయి.

ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి



మాట్లాడుతున్న జీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి

సుభాష్నగర్, డిసెంబరు 30: ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజెవైఎం ఆధ్వర్యంలో ఖాళీగా ఉన్న భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ బీజెవైఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఒక్క రోజు దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దీక్షకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో హామీలు ఇచ్చారని అట్టి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత తమకు ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు ఎంతో సంతోషించారని అన్నారు. రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్పటికి కనీసం 20 వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదన్నారు. రాష్ట్రంలో లక్ష 12 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం అమలులో విఫలమైందన్నారు.

కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొట్టె మురళీకృష్ణ, నగర అధ్యక్షుడు బేతి మహేందర్రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూల శ్రీనివాస్, బీజెవైఎం ప్రధాన కార్యదర్శి దురిశెట్టి సంపత్, మహిళా మోర్చా అధికార ప్రతినిది సుజాతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సింగిరాల రామరాజు, ముబీబ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివేక్, ఉప్పరపల్లి శ్రీనివాస్, కంచె శేఖర్, శివరాజ్, సాయికృష్ణ, రాము, సంపత్, నగర ప్రధాన కార్యదర్శులు హరి, సుధాకర్, ఉపాధ్యక్షుడు ప్రశాంత్, శ్రీనివాస్, కార్యదర్శులు పవన్, సాయికృష్ణ, కళ్యాణ్, రాము, శివరాజ్, సంపత్, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో జిల్లా కార్యవర్గం ఎన్నిక

సుభాష్నగర్, డిసెంబరు30: టీఎన్జీవో నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎన్జీవో భవన్లో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు కారం రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మామిండ్ల రాజేందర్ ఆధ్వ ర్యంలో ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా మారం జగదీశ్వర్, కార్యదర్శిగా మడిపెల్లి కాళిచరణ్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షుడిగా దారం శ్రీనివాస్రెడ్డి, కోశాధికారిగా వేముల రవీందర్, ఉపాధ్యక్షుడిగా పి శంకరయ్య, ఎస్ లక్ష్మి, ఈ శారద, సహాయ కార్యదర్శులుగా వి అమరేందర్రెడ్డి, దుర్గారావు, ఎల్ సబిత, కార్యాలయ కార్యదర్శిగా టి నాగరాజు, క్రీడా కార్యదర్శిగా జి లక్ష్మినర్సింహరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి రవీందర్రెడ్డి, ప్రచార కార్యదర్శిగా ఎన్ సుధీర్కుమార్లను సహాయ కార్యదర్శిగా కరుణ ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.



టీఎన్జీవో జిల్లా కార్యవర్గం

ఎన్నికల అధికారిగా సుద్దాల రాజయ్య గౌడ్, వ్యవహరించగా నాయకులు సంగెం లక్ష్మన్రావు, నాగుల నర్సింహస్వా మి, ప్రభాకర్రెడ్డి, నూగురి సుధీర్, అమరేందర్రెడ్డి, మామిడి రమేశ్, పోలు కిషన్, కిరణ్కుమార్రెడ్డి, రాజేష్ భరద్వాజ, ఒంటెల రవీందర్రెడ్డి, తిరుమల్రావు, సర్దార్ హర్మిందర్సింగ్, హర్మిందర్సింగ్, ఐబి శ్యాంసుందర్, ముత్తయ్య, పాల్గొన్నారు.

జనవరి 3న ఎస్సారెస్పీ నీటి విడుదల

తిమ్మాపూర్, డిసెంబరు 30: దిగువ ఎల్ఎండీ నుంచి జనవరి 3న నీటిని విడుదల చేయనున్నట్లు ఎస్సారెస్పీ చీఫ్ ఇంజనీర్ శంకర్ తెలిపారు. శనివారం మండలంలోని ఎల్ఎండీ కాలనీలోని ఎసారెస్పీ చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో మాట్లాడుతూ 25వ తేదీ నుంచి నీటిని విడుదల చేసి నాలుగు లక్షల ఎకరాలకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎస్సారెస్పీలో ప్రస్తుతం 44.451 టీఎంసీ, ఎల్ఎండీలో 14.408 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. దిగువ మానేరు 3న నీటిని ఉదయం500 నుంచి సాయంత్రం వరు 2500 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి 8 రోజులు ఆన్,7 రోజులు ఆఫ్ పద్దతిన 191 కిలోమీటర్ల వరకునీటిని ఇస్తామన్నారు. జగిత్యాల జిల్లా 0 నుంచి 68 కిలోమీటర్ల పరిధిలో కాకతీయ కాలువకు రైతులు నీటి చౌర్యానికి పాల్పడకుండా చివరి ఆయకట్టు వరకు నీరుఅందేటట్టు సహకరించాలని రైతులను ఈ సందర్భంగా సీఈ శంకర్ కోరారు.

14న భోగి, 15న సంక్రాంతి, 16న కనుమ

కరీంనగర్ కల్చరల్, డిసెంబరు 30: జిల్లా ప్రజలు జనవరి 14న భోగి, 15న మకర సంక్రాంతి, 16న కనుమ పండుగలు జరుపుకోవాలని వైదిక పురోహితుడు మంగళంపల్లి శ్రీనివాసశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి రోజున ఉదయమే ఉత్తరాయణ పుణ్యకాలం ఆరంభమవుతుందని తిలతైలస్నానాదులు, దానాలు, పాతవారు గౌరీనోములు, ప్రజలు ఆచరించుకోవచ్చన్నారు. గురుమూఢం కారణంగా కొత్తపెండ్లి నోములు పనికి రావని తెలిపారు.

ప్రారంభోత్సవాలు సరే.. పనులు చేసేదెన్నడు..?

- అభివృద్ధి పనుల జాప్యంపై కార్పొరేటర్ల పెదవి విరుపు..
- కాంట్రాక్టర్లే బాధ్యులంటూ అధికారులు..
- అధికారులే బాధ్యత వహించాలని కాంట్రాక్టర్లు
- నెలల తరబడి పెండింగ్‌లో రోడ్డు నిర్మాణాలు
- బల్దియా తీరుపై నగరవాసుల అసంతృప్తి



కమాన్ నుంచి భారత్ టాకీస్ వైపుగా అసంపూర్తిగా నిర్మించిన రోడ్డు

కరీంనగర్ టౌన్, డిసెంబరు 28: నగరపాలక సంస్థ పరిధిలో వివిధ పథకాల ద్వారా మంజూరవుతున్న నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులు ఆశించిన మేరకు ముందుకు సాగడం లేదు. ఒకప్పుడు నిధులు లేక పనులు చేపట్టలేని పరిస్థితి. ఇప్పుడు నిధులున్నా ముందుకు సాగని దుస్థితి. ఇందుకు టెండర్లలో పనులు తీసుకున్న కాంట్రాక్టర్లు పనులు చేయకుండా పెండింగ్‌లో పెడుతున్నారని, ఇందుకు కాంట్రాక్టర్లే బాధ్యులని అధికారులు చెబుతున్నారు.. టెండర్ ప్రక్రియ పూర్తిచేసి సకాలంలో వర్క్‌ఆర్డర్ ఇచ్చి, బిల్లులు ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని కాంట్రాక్టర్లు అంటున్నారు. ఇలా ఒకరిపై ఒకరు ఆరోపణలు, ఫిర్యాదులు చేసుకుంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదు.. పాలకవర్గం ఏర్పడి దాదాపు మూడున్నరేళ్లు అవుతుందని, తమ డివిజన్లలో అనేక పనులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని కార్పొరేటర్లు వాపోతున్నారు. వీటిపై ఎన్నిసార్లు అధికారులను కలిసినా ప్రారంభానికి నోచుకోవడం లేదని అధికార, ప్రతిపక్ష పార్టీ కార్పొరేటర్లు తీవ్ర ఆవేదన, అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పనులు జరిగేలా చూడాలంటూ పలువురు కార్పొరేటర్లు కమిషనర్, మేయర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చినా పనుల్లో పురోగతి కనిపించడం లేదు. పాలకవర్గ పదవీకాలం దగ్గర పడుతున్నా కొద్ది కార్పొరేటర్లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కమాన్ నుంచి భారత్ టాకీస్ వరకు రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులను మధ్యలోనే నిలిపివేసి సంవత్సరాలు గడుస్తున్నా పనులు చేయడం లేదని కార్పొరేటర్ తాటి ప్రభావతి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ రవీందర్‌సింగ్ ముందు ఏకరవుపెట్టారు. హౌసింగ్‌బోర్డు కాలనీలో పనులు జరుగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, స్వయంగా తాను ఇంజ నీర్ల వద్దకు వెళ్లి పనులు ప్రారంభించాలని కోరినా నెలరోజుల నుంచి ఫలితం లేదని కార్పొరేటర్ ఆకుల ప్రకాశ్ కమిషనర్ కె.శశాంకకు ఫిర్యాదు చేశారు. ఇలా ప్రతి రోజు నగరంలోని ఏదో ఒకటి, రెండు డివిజన్ల కార్పొరేటర్లు అభివృద్ధి పనుల పెండింగ్‌పై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడం, కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం, మేయర్ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది. ఆర్భాటంగా ప్రారంభించిన అనేక పనులు నగరంలో నెలల తరబడి పెండింగ్‌లో ఉండడంపై ఆయా ప్రాంతాల ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా కమిషనర్, మేయర్ పనులను ప్రారంభోత్సవాలు, స్వచ్ఛ సర్వేక్షన్‌తోపాటు పెండింగ్ పనులపై కూడా దృష్టిసారించాల్సిన అవసరముందని పలువురు భావిస్తున్నారు.



అధ్వానంగా మారిన రోడ్డు

ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



పిల్లలతో కలిసి కేక్ కట్‌చేస్తున్న అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డి

కొత్తపల్లి, డిసెంబరు 30: మండలంలో కొత్తపల్లి గ్రామ శివారులోని అల్ఫోర్స్ ఈటెక్నో స్కూల్ లో శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. విద్యార్థులు 2018 ఆకారంలో కూర్చొని ఆకట్టుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఎస్వీజేసీ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన మంత్రి



డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి ఈటల రాజేందర్

గణేశ్‌నగర్, డిసెంబరు 30: శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల (ఎస్వీజేసీ) 2018 క్యాలెండర్, డైరీని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ అక్బర్ హుస్సేన్, మేయర్ రవీందర్‌సింగ్, కళాశాల కరస్పాండెంట్ ఉట్కూరి మహిపాల్‌రెడ్డి, బాలురక్యాంపస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, బాలికల క్యాంపస్ ప్రిన్సిపాల్ కాంతాల రాంరెడ్డి, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

'వివేకానంద'లో మాక్ అసెంబ్లీ సమావేశాలు



మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కరీంనగర్ టౌన్, డిసెంబరు 30: నగరంలోని వివేకానంద రెసిడెన్షియల్ సీబీఎస్ఈ పాఠశాలలో మాక్ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మూడో తరగతి విద్యార్థులు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు లలితాకుమారి, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు. నామినేషన్, ప్రచారం, ఎన్నికలు, అసెంబ్లీ తదితర అంశాలను కళ్లకు కట్టినట్లు విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బృందం బియ్యం, దుస్తులు, డబ్బులను అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పంపిణీ చేశారు.

పారమిత ఎక్స్‌ప్లోరికాలో వైజ్ఞానిక ప్రదర్శన



వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభిస్తున్న డాక్టర్ ప్రసాదరావు

కరీంనగర్ కల్చరల్, డిసెంబరు 30: స్థానిక జ్యోతినగర్‌లోని పారమిత ఎక్స్‌ప్లోరికా పాఠశాలలో వస్తువులు అనే అంశంపై శనివారం వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ప్రదర్శనను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. చిన్నారులు వివిధ అంశాలను ప్రదర్శించి వివరాలను చిట్టి పొట్టి మాటలతో వివరిస్తూ ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రశ్మితాప్రసాద్, రాకేశ్ ప్రసాద్, అనూకర్‌రావు, హెచ్ఎం చర్మిష్ట, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మంత్రులకు ఘన సన్మానం

- ఆకట్టుకున్న కళాకారుల ఆట... పాట..



మంత్రులు 'తుమ్మల', ఈటలకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే గంగుల



మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు తీగల వంతెన జ్ఞాపికను అందజేస్తున్న ఎమ్మెల్యే గంగుల

టవర్‌సర్కిల్: మానేరు నదిపై నిర్మించతలపెట్టిన సస్పెన్షన్ బ్రిడ్జిని శంఖుస్థాపన చేసేందుకు కరీంనగర్‌కు శనివారం వచ్చిన రాష్ట్ర రోడ్డు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్‌కు ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. హౌసింగ్‌బోర్డు చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్‌లతో కలిసి సస్పెన్షన్ బ్రిడ్జీ నమూనా మెమెంటోనే అందజేశారు. కార్పొరేటర్లు, టీఆర్ఎస్ నాయకులు, ఉద్యోగులు సన్మానించారు. ఈ సందర్భంగా కళాకారులు చేసిన ఆట, పాట ఆహుతులను ఆకట్టుకున్నాయి.



మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును సన్మానిస్తున్న మహిళా కార్పొరేటర్లు



అలరించిన కళాకారుల ఆటాపాట..

ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి..

- కలెక్టరేట్ ఎదుట టీడీపీ నాయకుల ధర్నా



ధర్నా చేస్తున్న టీడీపీ నాయకులు

సుభాష్‌నగర్, డిసెంబరు 30: దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్)కు భారతరత్న బిరుదును ప్రకటించాలని టీడీపీ నగర అధ్యక్షుడు కళ్యాడపు ఆగయ్య డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని దేశానికే కాకుండా ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఈ ధర్నాలో సందబోయిన రాజేశం, ఎర్రబెల్లి రవీందర్, డాక్టర్ సిహెచ్ నర్సింహాచారి, ఎస్‌కె సలీం, ఎడ్ల వెంకటయ్య, ఎస్‌డి జావిద్, శ్రీనివాస్, లక్ష్మణ్, తమ్మిశెట్టి సాయితేజ, ఉదయభాస్కర్ రావు, రాజమల్లయ్య, కరుణాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

తిరుపతిరావు కమిటీ నిర్ణయంపై నిరసన

గణేశ్‌నగర్, డిసెంబరు 30: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నగరశాఖ ఆధ్వర్యంలో ఫీజుల పెంపుపై శనివారం వావిలాలపల్లిలోని రోడ్‌పై నిరసన తెలిపారు. ఎస్సార్ జోనల్ ఇన్‌చార్జి నక్క అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నిర్ణయం వల్ల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతారని తెలిపారు. ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ అనాలోచిత నిర్ణయాన్ని ఖండిస్తున్నామన్నారు.

రైతుకు కన్నీళ్లను మిగిల్చిన 2017

- అకాల వర్షం, దోమపోటుతో వరి రైతులు కుదేలు
- దిగుబడి రాని పత్తి పంట
- మండలంలో 48 డ్రంకెన్‌డ్రైవ్ కేసులు
- 24 ఆత్మహత్యలు, రెండు మర్డర్లు

సైదాపూర్, డిసెంబరు 30: 2017 సంవత్సరంలో ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసినప్పటికీ రైతులకు మాత్రం నష్టమే మిగిలింది. అకాల వర్షం, దోమపోటుతో వరి రైతులు కుదేలు కాగా, పత్తి దిగుబడి ఆశించినంత రాకపోవడంతో రైతులు అప్పుల బాధలో కూరుకుపోయారు. 2017లో మండలంలో 48 డ్రంకెన్‌డ్రైవ్ కేసులు, 10 గుట్కా కేసులు నమోదయ్యాయి. నలుగురు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా, 20మంది వేర్వేరు కారణాలతో బలన్మరణానికి పాల్పడగా, రెండు మర్డర్లు జరిగాయి. ఈ సంవత్సరం ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ సైదాపూర్ మండలంలో హరితహారాన్ని ప్రారంభించా రు. కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ మం డలంలో ఐఎస్ఎల్ నిర్మాణాలను పరిశీలించారు.

● రాంచంద్రాపూర్ గ్రామంలో గూళ్ల అపర్ణ అనే పీజీ విద్యార్థిని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది.

● భూ పంపిణీలో భాగంగా దుద్దెనపల్లిలో కొనుగోలు చేసే భూములను జేసీ బద్రి శ్రీనివాస్ పరిశీలించారు.

● సైదాపూర్ సర్పంచ్‌ను ఆరునెలలు సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్వ ర్వులు జారీ చేయగా, మూడు నెలలకే స్టే తెచ్చుకొని విధులు నిర్వర్తిస్తున్నాడు.


రాయికల్ జెండాగుట్టపై నుంచి పారుతున్న జలపాతం (ఫైల్)

● మండలంలోని దుద్దెనపల్లిలో ఆర్థిక శాఖమంత్రి ఈటల రాజేందర్ స్థానిక ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి మొక్కలు నాటి హరితహారాన్ని ప్రారంభించారు.

● వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికమవడంతో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని వరిచేళ్లు దగ్ధమైయ్యా యి. పశుగ్రాసం కాలిబూడిదై పోయింది.

● ఘన్‌పూర్‌లో నిప్పంటుకున్న వరిని ఆర్పేందుకు వెళ్లి ఓ వ్యక్తి ఒంటికి నిప్పంటుకొని అగ్నికి ఆహుతయ్యాడు.

● అమ్మనగుర్తికి చెందిన రైతులు పశుగ్రాసం తేవడానికి ట్రాక్టర్‌పై వెళ్తూ పెంచికల్‌పేట్ క్రాస్ వద్ద లారీ ఢీకొని ముగ్గురు మృత్యువాత పడ్డారు.

● జాగీర్‌పల్లిలో గొంగళ్ల ఐలయ్య అనే వ్యక్తిని తన సొంత అన్న కొడుకైన గొంగళ్ల రాజు గడ్డపారతో పొడిచి చంపగా, గొడిశాల గ్రామంలో మిడిదొడ్డి నాగయ్య అనే వ్యక్తిని బంధువులు కొట్టి చంపారు.

● వెన్నంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆరెపల్లి గ్రామంలో గుంటి మల్లేష్ అనే వ్యక్తి ట్రాక్టర్ కేజీవీల్స్ నాగళ్ల మధ్యలో పడి మృతి చెందాడు.

● భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా రెవెన్యూ అధికారులు భూరికార్డుల శుద్ధికరణ చేపట్టి, కొత్త పహణీలను రాశారు.



● హరితహారం కార్యక్రమంలో భాగంగా ఏడు లక్షల నలభై వేల మొక్కలు నాటారు. మండల పరిషత్ అధికారులు వందశాతం ఐఎస్ఎల్ నిర్మాణాలకు కృషి చేశారు.

● రాయికల్ జలపాతాన్ని జిల్లా బాసులైన కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, సీపీ కమలాసన్‌రెడ్డిలు సందర్శించి తిలకించారు.


జెండాగుట్టపైకి ఎక్కుతున్న కలెక్టర్, సీపీ (ఫైల్)

నేడు అపరాధ రుసుం లేకుండా ఇంటి పన్నుల స్వీకరణ

హుజూరాబాద్, డిసెంబరు 30: పట్టణంలోని గృహ వినియోగదారులు సెప్టెంబర్ 2017-18 వరకు చెల్లించాల్సిన ఇంటి పన్నులు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఆదివారం ఒక్కరోజు మాత్రమే తీసుకుంటామని హుజూరాబాద్ నగరపంచాయతీ కమిషనర్ వెల్దండి సమ్మయ్య తెలిపారు.

ఆర్టీసీ డ్రైవర్ మృతి



హుజూరాబాద్, డిసెంబరు 30: హుజూరాబాద్ ఆర్టీసీ డిపోలో పని చేసే మైస శంకర్ (40) అనే డ్రైవర్ శనివారం మృతి చెందాడు. 16న విధి నిర్వాహణలో భాగంగా హుజూరాబాద్ నుంచి జమ్మికుం టకు వెళ్తుండగా గుండెనొప్పికి గురయ్యాడు. కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతి పట్ల హుజూరాబాద్ డిపో మేనేజర్ ధరమ్‌సింగ్, వరంగల్ వన్ డిపో మేనేజర్ తురుకొంటి భూపతిరెడ్డి, యూనియన్ నాయకులు సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడికి భార్య,కుమారుడు, కూతురు ఉన్నారు. డిపో ఎదుట టీఎంయూనాయకులు శ్రద్ధాంజలి ఘటించారు.

'విద్యుత్ బిల్లులు చెల్లించాలి'

హుజూరాబాద్ రూరల్, డిసెంబరు 30: గృహ, వ్యవసాయ బావుల విద్యుత్ బిల్లులు చెల్లించాలని ట్రాన్స్‌కో డీఈ తిరుపతి శనివారం కోరారు. ఆదివారం డివిజన్ పరిధిలోని అన్ని రెవెన్యూ కార్యాలయాలు తెరిచి ఉంటాయని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. గ్రామస్థులు, రైతులు బిల్లులు చెల్లించాలని ఆయన కోరారు.

గ్రంథాలయం ప్రారంభం

వీణవంక, డిసెంబరు 30: మండలంలోని ఘన్ముక్లలో తెలంగాణ ఆదర్శ పాఠశాలలో వీణవంక గ్రంథాలయ సహకారంతో గ్రంథాలయాన్ని శనివారం ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హాఫీజోద్దిన్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు విద్యార్థి ఎంపిక



హుజూరాబాద్ రూరల్, డిసెంబరు 30: మండలంలోని తుమ్మనపల్లి గ్రామానికి చెందిన భూపతి వంశీనాగరాజు అనే విద్యార్థి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు విద్యార్థి శనివారం తెలిపాడు. మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్‌లో జరిగిన అండర్-19 రాష్ట్ర పోటీలలో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపాడు.

గంగపుత్ర గర్జనకు తరలిన గంగపుత్రులు

హుజూరాబాద్ టౌన్, డిసెంబరు 30: గజ్వేల్‌లో జరిగిన గంగపుత్ర గర్జన సభకు హుజూరాబాద్ నుంచి కూర వేణుగోపాల్, ముద్రగడ నవీన్, రాజ్‌కుమార్, నర్సన్న తదితరులు వెళ్లారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

వీణవంక, డిసెంబరు 30: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పోరెడ్డి కోమల్‌రెడ్డి ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులైన ఎంపీటీసీ గంగాడి సౌజన్య-తిరుపతిరెడ్డిలను మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి శనివారం పరామర్శించారు. ఆయన వెంట మూడు మండలాల టీడీపీ అధ్యక్షులతో పాటు నాయకులు, కార్యకర్తలున్నారు.

జమ్మికుంట: మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన జక్కని సంపత్ గత మూడు రోజుల క్రితం మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి శనివారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయనతో తిరుపతిరెడ్డి, పుల్లాచారిలతో పాటు తదితరులు ఉన్నారు.

పాడికౌశిక్‌రెడ్డి పరామర్శ

జమ్మికుంట రూరల్: మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన గుండా శంకరమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాడి కౌశిక్‌రెడ్డి శనివారం పరామర్శించారు. అనంతరం ఆయన బాధిత కుటుంబానికి రూ.4వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈయన వెంట డీసీసీ అధికార ప్రతినిధి దేశిని కోటి, మండల పార్టీ అధ్యక్షుడు జిల్లెల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

'మంత్రిపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి'

ఇల్లందకుంట, డిసెంబరు 30: హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలను అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్‌పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీజేఏసీ నాయకులు అభివృద్ధి జరగలేదని మంత్రిపై చౌకబారు ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బుర్ర రమేష్, ఉడుత వీరస్వామి, ఎంపీటీసీలు వీరారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార్, నారాయణ, కొంరెల్లి పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

- ఎస్ఐ నరేష్‌కుమార్

ఇల్లందకుంట, డిసెంబరు 30: మండలంలోని అన్ని గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ అనుమండ్ల నరేష్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం యువత మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌లతో పాటు పాల్గొన్నారు.

స్వచ్ఛేస్వరక్షణ్‌పై అవగాహన

హుజూరాబాద్, డిసెంబరు 30: పట్టణంలోని మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం స్వచ్ఛేస్వరక్షణ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నగరపంచాయతీ కమిషనర్ వెల్దండి సమ్మయ్య మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీతా షాజు, డైరెక్టర్ షాజుథామస్, ఏఈ చంద్రమౌళి, భూమనందం, రాజు, శ్రీనివాస్, సుధీర్, అనూష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'శ్రీకాకతీయ'లో మాక్ పార్లమెంట్

హుజూరాబాద్ టౌన్, డిసెంబరు 30: పట్టణంలోని శ్రీకాకతీయ హైస్కూల్‌లో మాక్ పార్లమెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సమకాలిన అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కొండపర్తి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

టెట్రాహెడ్రాన్‌లో న్యూఇయర్ వేడుకలు

హుజూరాబాద్ టౌన్, డిసెంబరు 30: పట్టణంలోని టెట్రాహెడ్రాన్ హైస్కూల్‌లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి సంబరాలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. శ్రీకాకతీయ హైస్కూల్‌లో కూడా జరిగాయి. కరస్పాండెంట్లు ముచ్చ నారాయణరెడ్డి, కొండపర్తి శ్రీనివాస్, హెచ్‌ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

సైదాపూర్, డిసెంబరు 20: తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో కల్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. మండలంలో బొమ్మకల్ గ్రామంలోని ఊర చెరువు, గొడిశాల గ్రామంలోని పెంజెరువు, సర్వాయిపేట గ్రామంలోని సర్వాన్న చెరువులకు మిషన్ కాకతీయ-3 పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకుస్థాపప చేసిన పనుల విలువ మొత్తం రూ. 2.71కోట్ల విలువ ఉంటుందని, అలాగే మొత్తం రూ. 11లక్షల 80వేల508 చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు.

● మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శి చంద్రకంటి రమేష్ పదవీ విరమణ సభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రమేష్ దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్యాల శ్రీప్రియారెడ్డి, జడ్పీటీసీ బిల్లా వెంకట్‌రెడ్డి, డీపీవో నారాయణరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మునిగంటి స్వామి, తహసీల్దార్ సురేఖ, ఎంపీడీవో అమరేందర్ రాజు, వైస్ ఎంపీపీ ఊసకోయిల ధనలక్ష్మి, సింగిల్ విండో ఛైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచ్ విజయ్‌కుమార్, రైతు సమన్వయ కమిటీ మండల కో-ఆర్డినేటర్ రావుల రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, టీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు పోతిరెడ్డి హరీష్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రమేష్ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

నేడు ఫిలిం సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం, ఎన్నికలు

కరీంనగర్ కల్చరల్, డిసెంబరు 30: కరీంనగర్ ఫిలింసొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు కఫిసొ అధ్యక్ష, కార్యదర్శులు మాడిశెట్టి గోపాల్, పొన్నం రవిచంద్రులు ఒక ప్రకటనలో తెలిపారు. 2017 సంవత్సరం నివేదిక, ఆర్థిక లావాదేవీల నివేదిక సమర్పణతోపాటు 2018 సంవత్సరానికి నూతన కార్యవర్గ ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. సభ్యులు విధిగా హాజరు కావాలని కోరారు.

1న ముగ్గుల పోటీలు

కరీంనగర్ టౌన్, డిసెంబరు 30: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని కళాభారతి ఆడిటోరియంలో అమ్మలు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జనవరి 1న ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ నిర్వహకురాలు పి.సుజాత రెడ్డిఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో గెలుపొందిన మొదటి విజేతకు బంగారు ఉంగరం, రెండో విజేతకు వెండి కుంకుమభరిణి, మూడో విజేతకు వెండి ఆభరణంతో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులను అందిస్తామన్నారు.

లక్ష్మీరాజంకు ఎస్‌ఐగా పదోన్నతి



కరీంనగర్ క్రైం, డిసెంబరు 30: కరీంనగర్ రూరల్ ఠాణాలో ఏఎస్‌ఐగా పని చేస్తున్న ఎన్ లక్ష్మీరాజం(హెచ్ సి 1961)కు ఎస్‌ఐగా పదోన్నతి లభించింది. నార్త్‌జోన్ ఐజి వై నాగిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. 5వజోన్‌లోని 27మంది ఏఎస్‌ఐలకు ఎస్‌ఐలుగా పదోన్నతి కల్పించారు. ఇందులో కరీంనగర్ పోలీసు కమిషనరేట్ నుంచి ఎన్ లక్ష్మీరాజం ఒక్కరికే ఎస్‌ఐగా పదోన్నతిని కల్పించారు. కరీంనగర్ కమిసనరేట్‌లో రిపోర్టు చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. 15 రోజుల్లో విధుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. లక్ష్మీరాజం ఎస్‌ఐగా పదోన్నతి పట్ల పలువురు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

నూతన సంవత్సర వేడుకలు శ్రుతిమించితే చర్యలు

- శాంతియుతంగా నిర్వహించుకోవాలి
- 100 సిసి కెమెరాలతో నిఘా, డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి



మాట్లాడుతున్న సీపీ

కరీంనగర్ క్రైం, డిసెంబరు 30 : నూతన సంవత్సరం వేడుకలు శ్రుతిమించితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి అన్నారు. అన్నివర్గాల ప్రజలు నూతన సంవత్సరాన్న శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామని చెప్పారు. వివిధ ప్రార్థనా స్థలాల పరిసరాల్లో పటిష్ట బందోబస్తు ఉంటుందని పేర్కొన్నారు. ఆదివారం రాత్రి నుంచి బ్రీత్ అనలైజర్లతో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ముగ్గురు అంతకన్నా ఎక్కువ మందితో ద్విచక్రవాహనాలపై వెళ్లడం, వాహనాల సైలెన్సర్లు తొలగించి శబ్దకాలుష్యం కలిగించడం పూర్తిగా నిషిద్ధమని స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగంగా, నిర్లక్ష్యంగా, ముగ్గురు అంతకంటే ఎక్కువ మందితో ద్విచక్ర వాహనాలపై వెళ్తే సీజ్ చేస్తామన్నారు. సోమవారం తెల్లవారు జాము వరకు ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. శబ్ధకాలుష్యం, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలుగకుండా, రోగులు, వృద్దుల ఆరోగ్యాని దృష్టిలో ఉంచుకుని విపరీతమైన శబ్ధకాలుష్యాన్ని కలిగించే డీజేలను నిషేధించామని చెప్పారు. నూతన సంవత్సరం వేడుకలను చిత్రీకరించేందుకు నగరంలో ఇప్పటికే ఉన్న వేలాది సీసీ కెమెరాలతోపాటు అదనంగా నూతనంగా 100కు పైగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతోపాటు కమిషనరేట్ పరిధిలో 50 వీడియో చిత్రీకరణ బృందాలు, డ్రోన్ కెమెరాలను రంగంలోకి దించనున్నామని తెలిపారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారితోపాటు రోడ్డు నియమ, నిబంధనలు పాటించని వాహనచోదకుల వాహనాలను సీజ్ చేస్తామని చెప్పారు. విధుల్లో ఉన్న పోలీసులకు అన్నివర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందజేయాలని కోరారు.

● 31న రాత్రి నుండి నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు..

నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఈ నెల 31న రాత్రి నుండి జనవరి ఒకటవ తేదీ ఉదయం 6 గంటల వరకు కరీంనగర్‌లో ట్రాఫిక్ ఆంక్షలు, దారి మళ్లింపు చర్యలు ఉంటాయని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 31న రాత్రి 8 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు భారీ వాహనాలను నగరంలోకి అనుమతించబోమని చెప్పారు.

విద్యానగర్‌లో ఒకరి అదృశ్యం

కరీంనగర్ క్రైం, డిసెంబరు 30 : కరీంనగర్‌లోని విద్యానగర్‌లో నివాసం ఉంటున్న రావుల విద్యాసాగర్ (35) అదృశ్యమైనట్లు అతని తండ్రి కరీంనగర్ రెండో ఠాణాలో ఫిర్యాదు చేశారు. చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లికి చెందిన విద్యాసాగర్ కుటుంబం కొంత కాలంగా విద్యానగర్‌లో ఉంటున్నారు. ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్న విద్యాసాగర్ ఈ నెల 26న అతని భార్యతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదని తండ్రి సువర్ణాచారి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అనాలోచిత నిర్ణయాన్ని ఖండిస్తున్నాం..

సుభాష్‌నగర్, డిసెంబరు 30: ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల ఫీజుల పెంపుపై ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ అనాలోచిత నిర్ణయాన్ని ఖండిస్తున్నామని ఏబీవీపీ భగత్‌నగర్ జోనల్ ఇన్‌చార్జి నైతం మహేశ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో తిరుపతిరావు కమిటీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఫీజులు కట్టలేక విద్యార్థుల తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తిరుపతిరావు కమిటీని రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజాశేఖర్ వంశీ, శ్రీకంత్, వెంకవీ, రమేశ్, సాయిచరణ్, అభి, రాకేష్, గణేశ్, సంపత్, మారుతి, అజయ్, భరత్ దినేష్, కళ్యాణ్, మనోహర్, ప్రశాంత్, రాజేందర్, రమేశ్ పాల్గొన్నారు.

'ఉద్యోగ క్యాలెండర్‌ను తక్షణమే విడుదల చేయాలి'



యాత్రలో పాల్గొన్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు

సుభాష్‌నగర్, డిసెంబరు 30: యూపీఎస్‌సీ తరహాలో టీఎస్‌పీఎస్‌సీ ఉద్యోగ క్యాలెండర్‌ను తక్షణమే విడుదల చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగాల సాధన సమితి (డీవైఎఫ్ఐ, ఎఐవైఎఫ్, పీవైఎల్, ఎఐఎఫ్‌డీవై, టీవైఎఫ్, ఎఐవైఎల్, ఆర్‌వైఎఫ్, ఎఐడీవైఓ, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు, ఎఐఎఫ్‌డీఎస్, టీవీవీ, టీఎస్ఎఫ్, ఎఐఎస్‌బి, ఎఐపీఎస్‌యు, ఎఐడీఎస్ఓ) ఆధ్వర్యంలో ఉద్యోగాల సాధనా పోరాట యాత్రను ఈ నెల 27న ప్రారంభించారు. శనివారం ఈ యాత్ర కరీంనగర్ కలెక్టరేట్ వద్దకు చేరుకుంది. వారు మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం ఇస్తామని కేసీఆర్ ప్రకటించారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కనీసం 25 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదన్నారు. టీఎస్‌పీఎస్‌సీలో 18 లక్షల మంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. ఉద్యోగాల ప్రకటనను విడుదల చేసిన నాటి నుంచి నిరుద్యోగులు లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చచేశారు. అందరికీ ఉద్యోగాలు కల్పించాలని, డిమాండ్ చేశారు. ఈ యాత్ర జనవరి 2న వరంగల్‌లో ముగియనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు హన్మేష్, ఏఐడీవైవో రాష్ట్ర అధ్యక్షుడు భరత్, టీవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిరుపతి, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి రాము, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాను, విద్యార్థి సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

విదేశీ విష సంస్కృతిని వ్యతిరేకిద్దాం

టవర్‌సర్కిల్, డిసెంబరు 30: విదేశీ విశసంస్కృతిలో భాగంగా నిర్వహిస్తున్న డిసెంబరు 31 వేడుకలకు యువత, విద్యార్థి లోకం దూరంగా ఉండాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు రత్నం రమేశ్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి పాముల కిషన్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక జేసీ బోస్ కాలేజీలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులు, యువత ఈ వేడుకలు జరుపుకునే క్రమంలో తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. యువత ఈ విష సంస్కృతికి దూరంగా ఉంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి, యువజన, ప్రజా వ్యతిరేక విధానాలపై, ఎన్నికల హామీలపై పోరాడడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్‌కుమార్, లెనిన్, సంతోష్, సాయికృష్ణ, అఖిల్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల కులస్థులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

శంకరపట్నం, డిసెంబరు 30: మండలంలోని తాడికల్ గ్రామంలో శనివారం ఎరుకల విద్యార్థి యువజన చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలు గ్రామాలకు చెందిన విద్యార్థి సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎరుకల విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి మాట్లాడారు. ప్రభుత్వం ఎరుకల వర్గానికి ప్రత్యేక ఫెడరేషన్‌ను ఏర్పాటుచేసి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నర్సయ్య, పురుషోత్తం, తిరుపతి, సంపత్, మొగిళి, సాగర్, అనిల్, సాయిక్రిష్ణ, మల్లేష్, మధు, వెంకటేష్, ప్రశాంత్, శ్రీనివాస్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

● ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్, డిసెంబరు 30: కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ బోయినిపల్లి వినోద్‌కుమార్ స్వంత నిధులతో మానకొండూర్‌లో మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే పథకం ప్రకారం చదవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో చదివేందుకు స్వంత భవాలను కట్టించి నాణ్యమైన విద్యనందించడంతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థులకు సన్నబియ్యంతోపాటు వారానికి మూడు కోడిగుడ్లను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రయివేటుకు దీటుగా విద్యా ప్రమాణాలను అందిస్తున్నట్లు వివరించారు. అధ్యాపకులు అంకితాబావంతో పని చేసి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. అంతకు ముందు కళాశాలలో ల్యాబ్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమయంలో టిఆర్ ఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు జీవి రామకృష్ణారావు, ఎంపిపి మాతంగి లింగయ్య, జడ్పీటిసి ఎడ్ల సుగుణాకర్, తస్నీర్ శరత్‌రావు, మార్కెట్ కమిటి అధ్యక్షులు మల్లగల్ల నగేష్, మండల పార్టీ అధ్యక్షులు తాల్లపల్లి శేఖర్‌గౌడ్, మండల రైతు సమన్వ సమితి అధ్యక్షులు రామంచ గోపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ గంగుల రవి, ఆర్‌జేడి సుహాసిని, ప్రిన్సిపాల్ ఆంజనేయరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా గ్యార్మీషరీఫ్ వేడుకలు

మానకొండూర్, డిసెంబరు 30: అబ్దుల్ ఖాధర్ జిలాని గౌస్‌యాదం జన్మదినం సందర్భంగా శనివారం ముస్లీంల ఆధ్వర్యంలో గ్యార్మీషరీఫ్ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. గడిమహెల్ వద్ద జెండా ఆవిష్కరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గౌస్‌యాదం బోధనలను వివరించి స్వీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ.అఫ్జల్, బాబా, ఇలియాస్, యూనిష్, ఇరాన్, అజ్మత్, తఫ్వీక్, ఆరీఫ్, దస్తగీర్, అమ్జద్, మహమ్మద్, ఇమ్రాన్‌లు పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యపర్చాలి

గన్నేరువరం: గ్రామాన్ని అభివృద్ధిపర్చడం కోసం ఉద్యోగులు ప్రజలను చైతన్య పరిచాలని జిల్లా పరిషత్ సలహాదారుడు కోట సురేందర్ అన్నారు. శనివారం గ్రామ పంచాయతి ఆవరణలో గ్రామాభివృద్ధి మౌలిక సదుపాలయ కల్పన కోసం సర్పంచ్ జువ్వాడి మన్మోమోహన్‌రావు ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సలహాదారుడు మాట్లాడుతూ గ్రామస్థాయి ఉద్యోగులు, అంగన్‌వాడీలు, పాఠశాలల సీసీ రోడ్లు, పరిసరాల పరిశుభ్రత, వందశాతం మరుగుదొడ్లు నిర్మించి ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, వార్డెన్ పోగుల రాజు, కార్యదర్శి పివి నర్సింహారెడ్డి, జాలి లింగారెడ్డి, స్వామి, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం

శంకరట్నం, డిసెంబరు 30: కేశవపట్నం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా టెండరు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈవో శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. జనవరి 4న గ్రామ పంచాయతీ ఆవరణంలో ఈవేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు జనవరి 1 నుంచి 4తేది వరకు కేవలం రూ.100లతో చెల్లించి టెండరులో పాల్గొనాలని ఈవో కోరారు.

నెమళ్లను కాపాడిన సర్పంచ్

గన్నేరువరం: మండలంలోని ఖాసింపేట గ్రామ సర్పంచ్ ఏలేటి చంద్రారెడ్డి శనివారం మామిడి తోటలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రెండు నెమళ్లను రక్షించాడు. వెంటనే పశు వైద్యాధికారులకు సమాచారం అందించడంతో సకాలంలో చేరుకొని పరీక్షలు చేశారు. విషగుళికలు మింగడంతో ప్రాణాపాయ స్థితిలో ఉండగా వాటికి చికిత్సచేసి కాపాడినట్లు పశువైద్య సిబ్బంది స్వామి, దేవరాజ్ తెలిపారు.

మంత్రికి ఘన స్వాగతం

తిమ్మాపూర్, డిసెంబరు 30: మానేరు నదిపై నిర్మించనున్న సస్పెన్షన్ బ్రిడ్జి పనుల శంకుస్థాపనకు విచ్చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు మండలంలోని ఎల్‌ఎండీ కాలనీలోని నీటి పారుదల శాఖ విశ్రాంతి భవనం వద్ద టీఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. కరీంనగర్ వెళుతూ మార్గమద్యలో ఎల్‌ఎండీ విశ్రాంతి భవనం వద్దకు చేరుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును మానకొండూర్, కరీంనగర్, చొప్పదండి ఎమ్మెల్యేలు రసమయ బాలకిషన్, గంగుల కమలాకర్, బొడిగె శోభ, జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ అక్బర్ హుస్సేన్, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డిలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి జడ్పీటీసీ శరత్‌రావు, నాయకులు ఏకానందం, మాతంగి లక్ష్మన్, తహసీల్దార్ జగత్‌సింగ్, ఆర్ఐ రాజు, ఎల్ఎండి క్యాంప్ ఈఈ శ్రీనివాస్, డీఈ సత్యనారాయణ, జెఈ శ్రీవాణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఈటల రాజేందర్ కూడా ఎల్ఎండీకి చేరుకొని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి కరీంనగర్‌లోని మానేరు నదిపై నిర్మించబోయే సస్పెన్షన్ బ్రిడ్జి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి బయలు దేరారు.

మంత్రి ఈటలను కలిసిన పెద్దపల్లి జిల్లా రైతులు

పెద్దపల్లి జిల్లాలోని డీ83, డీ86 పరిధిలోని కెనాల్ కింద ఉన్న రైతులకు సాగునీరు వారబంది ప్రకారం విడుదల చేయాలని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా రైతులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్‌ను కలిశారు. రైతులు సమస్యను మంత్రికి విన్నవించారు. స్పందించిన మంత్రి ఈటల రాజేందర్ ఇంజనీర్ ఇన్‌చీఫ్ తో మాట్లాడారని, వారబంది పద్ధతి ప్రకారం నీటిని విడుదల చేయుటకు అంగీకరించినట్లు రఘువీర్‌సింగ్ తెలిపారు.

ఉత్తమ సేవలు అందించాలి

- కరీంనగర్ ఈడీఎం శ్రీరామ్ శ్రీనివాస్ రెడ్డి

తిమ్మాపూర్, డిసెంబరు 30: ప్రజలకు ఎల్లప్పుడు ఉత్తమమైన సేవలు అందించాలని కరీంనగర్ ఈడీఎం శ్రీరామ్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ సమీపంలోని మీసేవ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. మీసేవలో ఎంత రుసుము తీసుకుంటున్నారు, ప్రజలకు ఏవిధంగా సేవలు అందిస్తున్నారో పరిశీలించి, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉత్తమమైన సేవలందిస్తున్నందుకు మీసేవ నిర్వాహకుడు పోలు రామును శ్రీరామ్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మీసేవ సమన్వయకర్త నరసింహారావు పాల్గొన్నారు.

మినీ హరితహారాన్ని విజయవంతం చేయాలి

తిమ్మాపూర్, డిసెంబరు30: మండలంలోని అన్ని గ్రామాలలో జనవరి 6న నిర్వహించున్న మినీ హరితహరాన్ని మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరు కలిసి విజయవంతం చేయాలని ట్రైనీ కలెక్టర్ ప్రావీణ్య కోరారు. స్థానిక డైట్ కళాశాలలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రావీణ్య మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు తమ సహచర ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా పనిచేస్తూ తదనుగుణంగా విద్యాభివృద్ధి కోసం కృషి చేయాల న్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి చీటి లక్ష్మర్‌రావు, ఎంపీడీఓ పవన్‌కుమార్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు. మలివిడత హరితహరం సమావేశం జనవరి 2వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మండల స్థాయి అధికారులు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఇజిఎస్ సిబ్బంది, వీసీఓలు హజరు కావాలని కోరారు.

వేడుకల్లో పాల్గొన్న ట్రైనీ కలెక్టర్

ముందస్తు నూతన సంవత్సర వేడుకల్లో ట్రైనీ కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ప్రావీణ్య ఎంపీడీఓ పవన్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్‌కట్ చేసి అందరికి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సూపరిండెండెంట్ రాధ, ఎపీఓ రాధ, కార్యాలయ సి బ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు


మాట్లాడుతున్న జడ్పీటీసీ సంజీవరెడ్డి

శంకరపట్నం, డిసెంబరు 30: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో శనివారం ఉపాధి హామీ పథకం పదో విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ ప్రజావేదికకు ఉపాధి హామీ కూలీలు హాజరుకాక వెలవెల బోయింది. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివరాలను సామాజిక తనిఖీ బృందం సభ్యులు వివరించారు. ఎంబీలు, రికార్డులు అయిన తర్వాత మాస్టర్లు వేసిన సంఘటనలను తనిఖీ బృందం సభ్యులు వెల్లడించారు. దీంతో అధికారులు పలువురు ఫీల్డ్ అసిస్టెంట్ల పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తీరును మార్చుకోవాలని హెచ్చరించారు. హరితహారంలో జరిగిన అవకతవకలపై, లోటుపాట్లపై వివరించారు. మండలంలోని 20గ్రామ పంచాయతీలల్లో రూ.2.48కోట్ల పనులు కొనసాగితే జరిగిన ఆడిట్‌లో రూ.2లక్షల 83వేల అవకతవకలు జరిగినట్లు అధికారులు ప్రకటించారు. వంకాయగూడెం, అర్కండ్ల గ్రామాలల్లో జీరో పనులు జరిగినట్లు అధికారులు గుర్తించారు. మెట్‌పల్లి గ్రామంలో రూ.82వేల 594లు రికవరీకి ఆదేశించనట్లు అధికారులు తెలిపారు. ఈసందర్భంగా జడ్పీటీసీ సంజీవరెడ్డి మాట్లాడారు. ఉపాధి హామీ పనులు నిర్వహించడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్‌రావు, ఏపీడీ రాంరెడ్డి, డీవీవో శ్రీనివాసచార్యులు, ఏవీవో మోహన్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పరుశురాములు, ఈవోపీఆర్డీ చండీ రాణి, ఏపీవో శారద, సర్పంచ్‌లు మోత్కురి రమాదేవి, గంట మహిపాల్, పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అంటరానితనాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి

శంకరపట్నం, డిసెంబరు 30: అంటరానితనాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని తహసీల్దార్ రాజేశ్వరీ న్నారు. ముండలంలోని కల్వల గ్రామంలో అధికారులు సివిల్ రైట్స్‌డే సదస్సును నిర్వహించారు. సమాజంలో కులాల పేరుతో విభజించడం తగదన్నారు. ప్రతి ఒక్కరూ సామాజికంగా, ఆర్థికంగా, విద్య పరంగా ఎదగలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ చండీ రాణి, ఎంఈవో శ్రీనివాస్, గద్దపాక సర్పంచ్ తిరుపతి రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు బోడ సుధాకర్, భద్రయ్య, నర్సయ్య, శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో..

తిమ్మాపూర్: మండలంలోని నల్లగొండ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ రైట్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు, వీఆర్ఓ రాధకృష్ణ, పంచాయతీ సెక్రటరీ, వీఆర్ఓలు పోశయ్య, మల్లేశం, ప్రసాద్, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రామసభలు

తిమ్మాపూర్, డిసెంబరు30: మండలంలో భూప్రక్షాళనలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ సభలు శనివారంతో పూర్తనట్లు తహసీల్దార్ జగత్‌సింగ్ తెలిపారు. భూప్రక్షాళనలో భాగం గ్రామాల్లో సర్వే అనంతరం మ్యానువల్ పహనీలను తయారు చేసి ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులపై అంటించడం పూర్తయిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అశోక్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గన్నేరువరం: మండల కేంద్రంతోపాటు ఖాసింపేట జంగపల్లి గ్రామాల్లో గ్రామసభలు ముగిశాయని మండల తహసీల్దార్ జినుక జయంత్ తెలిపారు. పహాణీ శుద్ధీకరణలో భాగంగా గ్రామాల్లోని రైతుల సమస్యలను గ్రామసభలు నిర్వహించి పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జ కనుకయ్య, కుసుంబ నవీనా, చంద్రారెడ్డి, ఎంపీటీసీ అనుమండ్ల మలేశం, ఉపసర్పంచ్ అటికం రవికుమార్, సందవేని తిరుపతి, డీటీ కమ్రోద్దీన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: ప్రభుత్వం నిర్వహించిన భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా రెవెన్యూ సిబ్బంది చేసిన సర్వేల్లో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న నేరుగా రైతులు తమ దృష్టికి తీసుకు రావాలని డిప్యూటీ తహసీల్దార్ రమేష్ అన్నారు. శనివారం చిగురుమామిడి, సుందరగిరి గ్రామల్లో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. ఆర్ఐ సంపత్‌కుమార్, వీఆర్వోలు, వీఆర్ఏలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు తదితరులున్నారు.

బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సదయ్య

మానకొండూర్, డిసెంబరు 30: బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని దేవంపల్లి గ్రామానికి చెందిన జీడి సదయ్య నియామకమాయ్యరు. ఈమేరకు శనివారం నియామకపు ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

మల్లాపూర్‌లో ఉద్రిక్తత

● ప్రార్థన మందిరంలో మతగ్రంథాలు దహనం ● జిల్లా వ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు ● పర్యవేక్షించిన ఎస్పీ అనంతశర్మ, పోలీసు అధికారులు

మెట్‌పల్లి/మల్లాపూర్, డిసెంబర్ 30: మల్లాపూర్ మండల కేంద్రంలోని ఓ ప్రార్థన మందిరంలో మతగ్రంథాలను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం తెల్లవారు జామున దహనం చేసిన ఘటన ఉద్రి కంగా మారింది. ప్రార్థన మందిరంలో సుమారు రూ. 26,600 విలువ చేసే 15 మతగ్రంథాలు, 60 సాహిత్య పుస్తకాలను దహనం చేశారు. ప్రార్థన మందిరానికి ఎప్పటి మాదిరిగానే వచ్చిన మత పెద్ద విషయం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మెట్‌పల్లి డీఎస్పీ మల్లారెడ్డి, సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీలు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. విషయం జిల్లాలోని పలు ప్రాంతాల్లో దావనంలా వ్యాపించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పంచాయతీరాజ్ ఏఈ అన్వర్ ప్రార్థన మందిరాన్ని ప్రభుత్వ ఖర్చులతో రంగులు వేయించి ముస్తాబు చేశారు. ఎస్పీ అనంతశర్మ మత పెద్దలకు కొత్త సాహిత్య పుస్తకాలను అందించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీసులు నిఘాపెంచారు.

మెట్‌పల్లిలో రాస్తారోకో

ఘటనను వ్యతిరేకిస్తూ మెట్‌పల్లిలో పెద్ద ఎత్తున ఆందోళనలు వెల్లువెత్తాయి. సుమారు రెండు గంటల పాటు ధర్నా చేశారు. సమాచారం అందుకున్న కరీంనగర్ సీపీ కమలాసన్‌రెడ్డి, మెట్‌పల్లి డీఎస్పీ మలారెడ్డి, పెద్దపల్లి డీఎస్పీ హబీబ్‌ఖాన్‌లు ఘటన స్థలానికి చేరుకున్నారు. భారీ స్థాయిలో పోలీసు బలగాలను మొహరించారు. పోలీసు అధికారులు సర్దిచెప్పినప్పటికీ ఆందోళనకారులు ససేమిరా అన్నారు.



మెట్‌పల్లిలో భద్రత పర్యవేక్షణ జరుపుతున్న పోలీసులు

ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఘటనకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సబ్‌కలెక్టర్ ముషారఫ్ అలీకి ఆ వర్గం వారు ఫిర్యాదు అందించారు. ఘటనకు కారుకులైన వారిని పట్టుకుని శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాలకు చెందిన వర్గ పెద్దలతో చర్చలు జరిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులతో సహకరించాలని సూచించారు. మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాల్లో ప్రధాన చౌరస్తాల వద్ద పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. అనుమానితులను ప్రశ్నించి వదిలి పెట్టారు. బందోబస్తులో కరీంనగర్ సీపీ కమలా సన్‌రెడ్డి, మెట్‌పల్లి, పెద్దపల్లి డీఎస్పీలు మల్లారెడ్డి, హబీబ్ ఖాన్, ఎస్‌బీ సీఐ సర్వర్, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి సీఐలు శ్రీని వాస్, రాజశేఖర్‌రాజు, శ్రీని వాస్‌రెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

బావిలో దూకి మహిళ ఆత్మహత్య



మహిళ మృతదేహం

మల్లాపూర్, డిసెంబర్ 30: మండలంలోని గొర్రెపల్లి శివారులో శనివారం వేంపల్లి గ్రామానికి చెందిన నూనె లత(35) బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చలి తీవ్రతతో వృద్ధుడి మృతి

సైదాపూర్, డిసెంబరు 30: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సోమారం గ్రామ పంచాయతీ పరిధి బూడిదపల్లికి చెందిన బూడిద చంద్రయ్య(68) చలి తీవ్రతతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. రెండు రోజుల నుంచి చలి తీవ్రంగా ఉండడంతో చంద్రయ్య అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

విషం కలిపిన దాణా తిని పశువులు మృతి

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్ 30: మిరపతోటను పశువులు మేస్తున్నాయనే నేపంతో దాణాలో విషం కలపడం వల్ల పశువులు మృతి చెందాయి. వెన్నంపల్లి గ్రామంలో విషం కలిపిన దాణాను పశువులు తినడంతో మృతి చెందినట్లు ఎస్ఐ షేక్‌జానీ తెలిపారు. గ్రామానికి చెందిన తొట్ల ఓదెలు తన మిరపతోటను పశువులు మేస్తున్నాయని తవుడులో విషం కలపడంతో తొట్ల మల్లయ్యకు చెందిన గేదె, మద్దెల శ్రీనివాస్, వేల్తురు రాజయ్యలకు చెందిన ఆవు మృతిచెందింది. బాధితుల ఫిర్యాదుతో మృతిచెందిన పశువులకు పోస్టుమార్టం నిర్వహించి, నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతిచెందిన పశువుల విలువ సుమారు లక్ష వరకు ఉంటుందని బాధితులు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

గంగాధర, డిసెంబర్ 30: గంగాధర మండలం సర్వారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాటి అంజయ్య(38) శుక్రవారం రాత్రి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ స్వరూప్‌రాజ్ తెలిపారు. అంజయ్య గతంలో దుబాయ్ వెళ్లగా అక్కడ సరైన పనిలేక స్వగ్రామానికి వచ్చాడు. ఇక్కడ కూడా సరైన ఉపాధిమార్గం లేక గ్రామ శివారులో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య రజిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

బ్రిడ్జిపై రెయిలింగ్‌ను ఢీ కొన్న లారీ



బ్రిడ్జిపై ఉన్న రెయిలింగ్‌ను ఢీ కొన్న లారీ

మానకొండూర్, డిసెంబర్ 30: మండలంలోని ఈదులగట్టెపల్లి బస్టాండ్ వద్ద గల బ్రిడ్జిపై ఉన్న రెయిలింగ్‌ను లారీ ఢీకొని చక్రాలు విరిగిపోవడంతో పెనుప్రమాదం తప్పింది. వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రలోని చంద్రపూర్ నుంచి ఖమ్మం జిల్లాలోని పాల్వంచకు రంగు డబ్బాల లోడుతో వెల్లుతున్న లారీ మండలంలోని ఈదులగట్టెపల్లి బ్రిడ్జిపై వచ్చేసరికి చక్రాలు విరిగిపోవడంతో బ్రిడ్జి రెయిలింగ్‌ను ఢీకొని ఆగిపోయింది. చక్రాలు విరిగక పోతే కాకతీయ కెనాలో పడి ఉండేదని స్థానికులు అంటున్నారు.

బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న నిందితుడి అరెస్టు



అరెస్టు చూపుతున్న ఏసీపీ పి వెంకటరమణ, సీఐ విజయ్‌కుమార్

కరీంనగర్ క్రైం, డిసెంబర్ 30: కరీంనగర్‌లో ఓ వ్యాపారిని బెదిరించి 2 లక్షల డబ్బులు వసూలు చేసిన కేసులో నిందితుడు మేకల శేఖర్‌ను కరీంనగర్ మూడో ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. కరీంనగర్ సిటీ ఏసీపీ పి వెంకటరమణ శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్‌కు చెందిన తనుగుల అనిల్‌కుమార్‌కు హౌజింగ్ బోర్డు కాలనీకి చెందిన మేకల శేఖర్ ఫోన్ చేసి నీ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన రహస్య వీడియోలు తన వద్ద ఉన్నాయని 2 లక్షలు ఇస్తే వీడియోలు డిలిట్ చేస్తానని బెదిరించాడు. దీంతో భయపడిన అనిల్‌కుమార్ 2 లక్షల రూపాయలను శేఖర్‌కు ముట్టజెప్పాడు. మళ్లీ 3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు అనిల్‌కుమార్ మూడో ఠాణా పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు నిందితుడిని హౌజింగ్‌బోర్డు కాలనీ చౌరస్తాలో అరెస్టు చేసి 12 గ్రాముల బంగారు గొలుసు, ఒక బైక్, రెం డు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. మూడో ఠాణా సీఐ జి విజయ్‌కుమార్, ఎస్ఐలు అన్వర్, మాధవరావు, హన్మంతరావు, కానిస్టేబుళ్లు రమేష్, మధుకర్, బాగ్ధాద్, శ్రీరాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘ఖని’లో యువకుడి మృతి



శ్రావణ్

కోల్‌సిటీ: గోదావరిఖని విఠల్‌నగర్‌లో నివాసముండే కన్నూరి శ్రావణ్(23) శనివారం మృతి చెందాడు. డ్రైవర్‌గా పని చేసే శ్రావణ్‌కు చాతిలో నొప్పి రావడంతో ఆర్ఎంపీ వద్ద చూపించుకున్నాడని, సెలైన్ పెట్టి ఇంజెక్షన్ ఇచ్చి ఇంటికి పంపినట్టు కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. ఆర్ఎంపీ నిర్లక్ష్యం వల్లే శ్రావణ్ మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వన్‌టౌన్ పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి గొడవలు పడవద్దంటూ సర్దిచెప్పారు.

ఆన్‌లైన్ మోసం..

● హార్డ్ డ్రైవ్ బుక్ చేస్తే గడియారాలు..
● రూ.3995 నష్టపోయిన బాధితుడు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 30 : జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఓ యువకుడు ఆన్‌లైన్ మోసానికి గురయ్యాడు. అమెజార్‌లో 2 టీబీ హార్డ్ డ్రైవ్‌ను బుక్ చేయగా, గడియారాలు పంపించడంతో అవాక్కయ్యాడు. జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన వేముల శ్రీనివాస్ కాంతి భవన్ సమీపంలో ఫోటోస్టూడియో నడిపిస్తూ ఉపాధి పొందుతున్నాడు. తన కంప్యూటర్ కోసం 2 టీబీ హార్డ్ డ్రైవ్ కోసం అమెజాన్ అనే ఆన్‌లైన్‌లో వారం రోజుల క్రితం బుక్ చేశాడు. శనివారం ఆన్‌లైన్‌లో పోస్ట్ ద్వారా శ్రీనివాస్‌కు పార్శిల్ వచ్చింది. రూ.3995 చెల్లించి పార్శిల్‌ను విప్పి చూడగా గడియారాలు దర్శనమిచ్చాయి. దీంతో బాధితుడు మోసపోయి జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు.



గడియారాలను చూపిస్తున్న బాధితుడు

నలుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

● రూ. 38 వేల 7 వందలు,
రెండు మోటార్ సైకిళ్లు స్వాధీనం

వేములవాడ టౌన్, డిసెంబర్30: మండల పరిధిలో గుట్టుచప్పుడు కాకుండ పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన ఘటన వేములవాడ అర్బన్ మండలం మారుపాక శివారులోని చీర్లవంచ పునరావాస కాలనీలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చీర్లవంచ పునరావాస కాలని శివారులో వున్న చెట్లపోదల్లో నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. దీంతో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్దనున్న రూ. 38 వేల 7 వందలు, రెండు మోటారు సైకిళ్లతో పాటు నాలుగు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను వేములవాడ టౌన్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

గుంటూరుకు తరలిస్తున్న సబ్సిడీ గొర్రెల పట్టివేత



పోలీసులు పట్టుకున్న సబ్సిడీ గొర్రెలు

పెగడపల్లి, డిసెంబర్ 30 : పెగడపల్లి మండలం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న సబ్సిడీ గొర్రెలను శనివారం పెగడపల్లి పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గొర్రెల వ్యాపారి బత్తినాల రాజు చుట్టు పక్కల మండలాల నుంచి గొర్రెల రైతుల వద్ద నుంచి గొర్రెలను కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తుంటాడు. శనివారం మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా మూడు వ్యాన్‌లలో సబ్సిడీపై ప్రభుత్వం అందించిన గొర్రెలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక పశు వైద్యాధికారి విక్రమ్ కుమార్‌కి సమాచారం అందించి మూడు వ్యాన్‌లలోని గొర్రెలను పరిశీలించగా, తరలిస్తున్న గొర్రెలలో రెండు వ్యాన్‌లలోని 237 గొర్రెలు ప్రభుత్వం ఇటీవల రాయితీపై సరఫరా చేసినవిగా గుర్తించినట్లు తెలలిపారు. వ్యాపారి రాజుపై సెక్షన్ 420 కేసు నమోదు చేసి రెండు వ్యాన్‌లను సీజ్ చేసి, గొర్రెలను పశు సంవర్ధక శాఖ అధికారులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బలిజపల్లి జీవన్ తెలిపారు.

చండీమాత.. దిగ్విజయోస్తు..



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

సిరిసిల్ల, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): అయుత చండీ మహాయాగం.. అంచనాలకు మించి నాల్గో రోజు దిగ్విజయంగా సాగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా మారుమూల గ్రామాల నుంచి భక్తులు అయుత చండీ మహాయాగశాల దర్శనానికి తరలివచ్చారు. సిరిసిల్ల మానేరు తీరంలో హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో తలపెట్టిన శ్రీ అయుత చండీమహాయాగం దిగ్విజయంగా వైభవోపేతంగా కొనసాగింది. శ్రీ అయుత చండీ మహాయాగాల్లో రుత్వికల వేదఘోష సిరిసిల్లలోని ప్రధాన వీధుల్లో అందరికీ వినిపించేలా ఏర్పాటు చేసిన మైకులతో ప్రజలు పులకించిపోయారు. జిల్లాలోని మారుమూల పల్లెల నుంచి జనం తరలిరావడంతో మానేరు తీరం జనసందోహంగా మారింది. ఉదయమే చండీ పీఠపూజలు, రుద్రహోమాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులకు అన్న ప్రసాదాలను అందించారు. శ్రీ గురుమదనానంద పీఠాధీశులు మాధవానంద సరస్వతి ప్రవచనాలు వినిపించారు.



యాగశాలలో రుత్వికులు

● ఘనంగా మహాలింగార్చన..

శ్రీ అయుత చండీ మహాయాగంలో భాగంగా శనివారం రాత్రి మహా లింగార్చను నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని వందలాది మంది భక్తులు, అయ్యప్ప స్వాములు మహా లింగార్చనలో తరించారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ట్రస్ట్ చైర్మన్ రాచ విద్యాసాగర్, చీఫ్ కో ఆర్డినేటర్ చీటి నర్సింగరావు, మున్సిపల్ చైర్పర్సన్ సామల పావని, మార్కెట్ కమిటీ చైర్మన్ జిందం చక్రపాణి, సెస్ చైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ బ్లాస్టలతో పంట నష్టం

● వంద ఎకరాలకు పైగా మామిడితోటకు నష్టం

● ఆనవాళ్లు లేకుండా పోతున్న ఆరుతడి పంటలు



పంపుహౌజ్ పనులు జరుగుతున్న వ్యూ

మల్యాల, డిసెంబరు 30 : వరద కాలువ రివర్స్ పంపింగ్ పనుల్లో భాగంగా చేపట్టిన పంపుహౌజ్ పనుల వల్ల రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. రెండు నెలలుగా పంపుహౌజ్ పనుల కోసం తవ్వకాలు నిర్విరామంగా సాగుతున్నాయి. తవ్వకాల కోసం చేపట్టిన ఓపెన్ బ్లాస్టింగ్‌తో వెలువడుతున్న దుమ్ము సమీపాన చుట్టూ కిలో మీటర్‌మేర వ్యాపిస్తోంది. దీనికి తోడు మట్టిని తరలిస్తున్న వాహనాలతో ఈ ప్రాంతమంతా నిత్యం దుమ్ముతో నిండిపోతోంది. దుమ్ముతో మామిడి తోటలు, వరి, పసుపు, మిరప ఇతర ఆరుతడి పంటలు పూర్తిగా దుమ్ముతో నిండిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. సమీప వంద ఎకరాలకు పైగా మామిడి తోటలు, 50 ఎకరాలకు పైగా వివిధ రకాల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటి నుంచే మామిడికి పూత రావాల్సి ఉండగా, దుమ్ము చెట్లపై పేరుకుపోతుండటంతో పూత దశలోని మాడిపోతోంది. పసుపు, మిర్చి తదితర పంటలు ఆనవాళ్లు కోల్పోతున్నాయి.


ఓపెన్ బ్లాస్టింగ్‌తోనే..

పంపుహౌజ్ పనుల తవ్వకాల కోసం చేపడుతున్న పనుల్లో ఓపెన్ బ్లాస్టింగ్ చేపట్టడంతో రాళ్లు ఎగిరి సమీప పంట పొలాల్లో పడుతున్నాయని, తృటిలో ప్రమాదాలు తప్పుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. దీనికి తోడు దుమ్ము విపరీతంగా రావడంతో పంటలకు నష్టం వాటిల్లుతుందని వాపోతున్నారు. వీటిపై తాము సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. పంటలకే కాకుండా సమీప గ్రామాలైన పోతారం, రాంపూర్ గ్రామాలకు దుమ్ము వ్యాపిస్తుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్యం దెబ్బ తింటుందని వాపోతున్నారు.



వరి పంటలో పడ్డ బండరాయి





పసుపు, మిరప పంటపై పేరుకున్న దుమ్ము

దుమ్ము వ్యాపించకుండా చర్యలు

- రాంప్రదీప్, డీఈ, పంపుహౌస్, రాంపూర్

పంపుహౌజ్ పనులు జరుగుతున్న ప్రాంతంలో నిత్యం రెండు ట్రాక్టర్లతో నీళ్ల పోయిస్తున్నాం. దుమ్ము వ్యాపించకుండా చూస్తున్నాం. రైతులకు ఇబ్బందులు కలుగకుండా మరిన్ని చర్యలు తీసుకుంటాం.

నష్ట పరిహారం ఇవ్వాలి..

బండారి మల్లేశం, రైతు, పోతారం

పంపుహౌజ్ పనులతో వచ్చే దుమ్ముతో పంటలన్నీ దెబ్బ తింటున్నాయి. పసుపు, మిరప, మామిడి పంటలు పూర్తిగా పోవడంతో నష్టం వాటిల్లుతోంది. ఈ భూముల లెక్కను బట్టి నష్ట పరిహారం ఇవ్వాలి.

ఈ సీజన్‌లో మామిడికి దెబ్బ..

గోపాల్ రావు, రైతు, పోతారం

ఈ సీజన్‌లో మామిడి కాత ఉండే అవకాశం లేదు. వందలాది ఎకరాల్లోని మామిడికి పూత వస్తూనే దుమ్ముతో మాడిపోతుంది. దీంతో పంట దిగుబడికి అవకాశం లేదు. అధికారులకు స్పందించడంలేదు.

దళితులపై దాడులు పెరుగుతున్నాయి..

● తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల కాంతం



సమావేశంలో మాట్లాడుతున్న గజ్జెల కాంతం

జమ్మికుంట రూరల్, డిసెంబరు 30: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దళితులపై దాడులు పేట్రేగిపోయాయని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల కాంతం అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండల కేంద్రంలో దళిత ఆత్మగౌరవసభ కార్యక్రమం స్థానిక సువర్ణ ఫంక్షన్ హాలులో శనివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గజ్జెల కాంతం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంఏర్పడితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆశించిన ప్రజానీకానికి నిరాశే మిగిలిందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను ప్రశ్నిస్తే వారిపైన ఉక్కుపాదం మోపడం సరికాదన్నారు. నేరేళ్ల ఘటన ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శమన్నారు. దళితుల ఆత్మగౌరవ సభకు హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రజా సంఘాల నాయకులు తరలివస్తుంటే స్థానిక మంత్రి ఈటల రాజేందర్ వారిని రానివ్వకపోవడం సమంజసం కాదన్నారు. ఎవరినీ విమర్శించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయలేదని, దళితుల ఆత్మగౌరవాన్ని పెంచడానికే ఈ ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేశామన్నారు. కరీంనగర్ జిల్లాలోని దళితులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి త్వరలోనే దళిత మహాపాదయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు రాచపల్లి వంశీ, నాయకులు పోడేటి వేణు, రేణుకుంట్ల రవీందర్, వడ్లూరి యాదగిరి, సామ్రాజ్యం, బత్తుల పాండు, వీరస్వామి పాల్గొన్నారు.

కొండగట్టులో భక్తుల సందడి



ఆలయ ఆవరణలో భక్తులు

మల్యాల, డిసెంబర్ 30: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానం శనివారం భక్తులతో సందడిగా మారింది. వేలాదిగా భక్తులు వేకువజాము నుంచే కొండపైకి తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

గొర్రెల మందపై కుక్కలదాడి

● 10 గొర్రెలు మృతి

కరీంనగర్ రూరల్, డిసెంబరు 30: మండలంలోని ఇరుకుల్ల గ్రామానికి చెందిన ఎగుర్ల ఎల్లయ్యకు చెందిన గొర్రెల మందపై శనివారం ఉదయం పిచ్చికుక్కలు దాడి చేయడంతో 10 గొర్రెలు మృతిచెందాయి. దీంతో 50 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇదే గ్రామంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో గొర్రెలు మృతిచెందగా అధికారులు ఎవరు పట్టించుకోలేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పిచ్చికుక్కలను నివారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రాష్ట్రంలో వ్యవసాయ కూలీలు నిజమైన నిరుపేదలు

● కౌలు రైతులు, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

● సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వీరయ్య

జమ్మికుంట, డిసెంబరు 30: రాష్ట్రంలో వ్యవసాయ కూలి పనిమీద ఆధారపడి జీవించేవారు నిజమైన నిరుపేదలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వీరయ్య అన్నారు. శనివారం పట్టణంలోని వినాయక గార్డెన్‌లో సామాజిక న్యాయం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి అనే అంశం పై కరీంనగర్ జిల్లా 8వ మహాసభలు రెండో రోజుల కార్యక్రమాన్ని వీరయ్య ప్రారంభించారు. మోత్కూల గూడెం చౌరస్తానుంచి గాంధీచౌక్ మీదుగా సీపీఎం కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాసభలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం మీద భారం పడే ఉద్యోగుల జీతాలు ప్రభుత్వం పెంచుతుంది కానీ నిరుపేద కార్మికుల జీతాలు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో సభాధ్యక్షుడు నిలుకూరి వాసుదేవరెడ్డి, జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వర్ణవెంకట్‌రెడ్డి, మర్రి వెంకటస్వామి, రవికుమార్, శేఖర్, సత్యం, సంపత్, శ్రీనివాస్, రమణారెడ్డి, మండల కార్యదర్శి కొప్పుల శంకర్, రాములుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వీరయ్య

గల్ఫ్ కార్మికులపై పన్నుల ఎఫెక్ట్

● వస్తువులు, సేవలపై 5శాతం విధింపు ● జనవరి 1నుంచి అమలుకు శ్రీకారం ● మస్కట్ మినహా అన్ని గల్ఫ్ దేశాల్లో అమలు

సిరిసిల్లక్రైం, డిసెంబరు 30: గల్ఫ్‌లో పని చేస్తున్న కార్మికులపై పన్నులభారం పడనుంది. వస్తువులు, సేవలపై ప్రస్తుతం ఉన్న పన్ను కంటే అదనంగా 5శాతం పన్ను చెల్లించడం తప్పదు. మస్కట్ మినహా మిగితా అన్ని గల్ఫ్ దేశాల్లో జనవరి 1 నుంచి పన్నుల చెల్లింపు అమలులోకి రానుంది. దీంతో కొత్త సంవత్సరంలో గల్ఫ్ కార్మికులకు అదనపు కష్టాలు మొదలు కానున్నాయి. గల్ఫ్‌లోని సౌదీ, దుబాయ్, కువైట్, ఇరాక్, బహరైన్, తదితర దేశాల్లో విలువ ఆధారిత పన్ను (వ్యాట్) అమలు చేయనున్నారు. అయితే మస్కట్‌లో 2019 నుంచి అమలులోకి తీసుకువస్తామని డిసెంబరు 29న అక్కడి ప్రభుత్వం ప్రకటించడంతో ఆ దేశంలో పనిచేస్తున్న భారతీయ కార్మికులకు ఊరట లభించింది. మిగితా సౌదీ, దుబాయ్, కువైట్, ఇరాక్, బహరైన్ దేశాల్లో జనవరి 1నుంచే విలువ ఆధారిత పన్నుల చెల్లింపు విధానం అమలులోకి రానుంది.

● గల్ఫ్ కార్మికులకు అదనపు కష్టాలు

ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన కార్మికులకు వ్యాట్ అమలులోకి రావడంతో అదనపు కష్టాలు ప్రారంభం కానున్నాయి. గల్ఫ్‌లో తెలంగాణలోని రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాలకు చెందిన దాదాపు 2లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారు. నిర్మాణ, ఇతర రంగాల్లో పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారు. గల్ఫ్‌లో ఉపాధి పొందుతున్న మన కార్మికులపై ఇక్కడ జీఎస్టీ ఏవిధంగా ఉంటుందో అక్కడ ఫెడరల్ టాక్స్ అధారిటీ (ఎఫ్‌టీఏ) ఆధ్వర్యంలో వ్యాట్ కూడా అదేరీతిలో ప్రభావం చూపనుంది.

● మొబైల్ వినియోగంపై పన్నులు

గల్ఫ్‌కు వెళ్లి ఉపాధి పొందుతున్న కరీంనగర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలకు చెందిన వలస కార్మికులకు మొబైల్ వినియోగం కూడా భారం పడనుంది. ఇక్కడే ఉన్న కుటుంబ సభ్యులు, బంధువులతో ప్రతి రోజు ఫోన్‌లో మాట్లాడుతుంటారు. దీంతో రీచార్జి, పోస్ట్ పెయిడ్, కొత్త సిమ్‌కార్డు చార్జీలపై పన్నుల భారంతో ఇక నుంచి ఎక్కువే చెల్లించాల్సి వస్తుంది. ఇవే కాకుండా ఎలక్ట్రానిక్స్ వస్తువులు, క్లాత్స్, బ్యాగులు, షూ, కాఫీ, ఆన్‌లైన్ షాపింగ్, పెట్రోలు, ప్రైవేటు స్కూళ్లు, యూనివర్సిటీ ఫీజులపై భారం పడనుంది.

● సినిమా, స్పా, హోటళ్లకు వెళ్లితే జేబులు ఖాళే

ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లిన కార్మికులు అక్కడ ఎంటర్‌టైన్‌మెంట్ చేయాలనుకుంటే జేబులు ఖాళీ చేయాల్సిందే. దుబాయ్, సౌదీ, ఖతార్, కువైట్ దేశాల్లో ప్రతి శుక్రవారం కార్మికులకు సెలవు ఉంటుంది. ఈ సెలవు రోజు కార్మికులు ఎంటర్‌టైన్‌మెంట్ కోసం సమయం కేటాయిస్తారు. తక్కువ వేతనంపొందే కార్మికులు ఎంటర్‌టైన్‌మెంట్‌కు ఇకనుంచి దూరంగా ఉండాల్సిందే. ప్రధానంగా సినిమా, స్పా, హోటళ్ల, పార్కులు, రిసార్ట్స్‌కు వెళ్లే కార్మికులపై పన్నులభారం పడుతుంది. డైమండ్, బంగారం జ్యూవెలరీపై అడ్డగోలు ట్యాక్స్ పడనుంది. అల్కాహాల్, టొబాక్కో, హామ్, ఎనర్జీ డ్రింక్స్‌పై పన్నులు చెల్లించడం తప్పనిసరి కానుంది.

● ఎయిర్ టికెట్స్, పాస్‌పోర్ట్స్, వీసాలకు మినహాయింపు

గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్న కార్మికులకు ఎయిర్‌టికెట్స్, పాస్‌పోర్ట్స్, వీసాలకు పన్ను చెల్లింపు నుంచి మినహాయింపునిచ్చారు. ప్రధానంగా ప్రతి ఏటా కార్మికులు కంపెనీ సెలవులపై గల్ఫ్ నుంచి స్వగ్రామానికి వస్తుంటారు. గల్ఫ్‌కు వెళ్లడం, తిరిగి వచ్చేందుకు విమానయానం చేయడానికి ఫ్లైట్ టికెట్స్, వీసా తీసుకోవాల్సి ఉంటుంది. వీటిపై పన్ను మినహాయించారు. కార్గోలో వస్తువులు పంపినా ఎలాంటి పన్ను చెల్లించనవసరం లేదు. ఏటీఎం వినియోగంపై పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. క్రెడిట్ కార్డులపై పన్ను చెల్లించాల్సిందే.

పన్నుల పెంపుతో భారమే

- కట్కం రవీందర్, మేనేజర్, దుబాయ్



దుబాయ్‌లో పన్నుల పెంపుతో భారం కానుంది. ప్రధానంగా కంపెనీల్లో పనిచేసే కార్మికులకు కొంత కష్టం కానుంది. ఉద్యోగులకు విపరీతమైన భారం కానుంది. దుబాయ్‌లో వ్యాపారాలు చేసే తెలంగాణ వాసులకు దుకాణాల అద్దె పెరగనుంది. అక్కడే కుటుంబాలతో స్థిరపడి న ప్రవాస తెలంగాణ వాసులకు స్కూలు ఫీజు, ఇతర ఖర్చులు పెరగ నున్నాయి.

గల్ఫ్ కార్మికులకు కష్టాలే

- శంకర్, సౌదీ అరేబియా



సౌదీలో ఉపాధి పొందుతున్న కార్మికులకు పన్నుల పెంపుతో కష్టాలు ఎదురుకానున్నాయి. ఏ వస్తువు కొన్న పన్ను పడుతుంది. హోటళ్లకు వెళ్లడం గగనమే. సినిమా టికెట్ల ధరలు పెరగనున్నాయి. పార్కులకు వెళ్లినా పన్ను కట్టాల్సిందే.

ముగిసిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలు

● రాష్ట్ర ఓవరల్ చాంపియన్‌గా రంగారెడ్డి.. రన్నరప్‌గా హైదరాబాద్ ● ట్రోఫీలనందించిన అడిషనల్ డీసీపీ సంజీవ్‌కుమార్

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 30: మూడవ తెలంగాణ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలు ఘనంగా ముగిశాయి. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియం స్విమ్మింగ్ పూల్‌లో రెండు రోజులపాటు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలు శనివారం రాత్రి ముగిశాయి. పోటీల్లో ఓవరాల్ చాంపియన్‌గా 425 పాయింట్లతో రంగారెడ్డి జిల్లా జట్టు, రన్నరప్‌గా 265 పాయింట్లతో హైదరాబాద్ జట్టు గెలిచింది.

ఈ పోటీల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డీసీపీ సంజీవ్‌కుమార్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్, డాక్టర్ సీహెచ్ ప్రదీప్‌కుమార్, జిల్లా ఒలంపిక్ సంఘ అధ్యక్షులు నందెల్లి మహిపాల్‌లు పాల్గొని విజేతలకు పతకాలతోపాటు, చాంపియన్ జట్లకు ట్రోఫీలను ప్రదానం చేశారు. అనంతరం ముఖ్య అతిథి అడిషనల్ డీసీపీ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ స్విమ్మింగ్ నేటి పరిస్థితుల్లో ఆధునిక సంజీవనిగా నిలుస్తుందన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరు స్విమ్మింగ్‌ను నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర చాంపియన్లుగా నిలిచిన జట్లతోపాటు పతకాలు సాధించిన క్రీడాకారులను ఆయన అభినందించారు. డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభచాటి జాతీయస్థాయి ఎంపికైన క్రీడాకారులు జాతీయస్థాయిలో రాష్ట్ర క్రీడా పతాకాన్ని ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్ కుమార్, రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఎం రామకృష్ణ, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జిల్లా ఇంచార్జి యువజన క్రీడాధికారి ఎన్ సిద్ధారెడ్డి, జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వి హన్మంతరావు, కార్యదర్శి రామకృష్ణ, స్విమ్మింగ్ కోచ్ కె రాజవీరు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.





పతకాలు సాధించిన సాయినిహార్‌ను అభినందిస్తున్న అడిషనల్ డీసీపీ, రన్నరప్ ట్రోఫీతో హైదరాబాద్ జట్టు

● అత్యధిక పతకాలు సాధించిన క్రీడాకారులు వీరే

ఈ పోటీల్లో ప్రత్యేకంగా రంగారెడ్డి జిల్లా నుంచి పాల్గొన్న పలువురు క్రీడాకారులు అత్యధిక పతకాలను సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనారు. వీరిలో జశ్వంత్ 7 బంగారు పతకాలను, బీ సాయినిహార్ 6 బంగారు పతకాలను, ధనిష్ట 5 బంగారు పతకాలను, ఎస్‌వీ మతయ మూడు బంగారు పతకాలను సాధించి ముందంజలో నిలిచారు. కాగా జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు 10 పతకాలను సాధించారు.



పతకాలు సాధించిన కరీంనగర్ జిల్లా క్రీడాకారులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 4, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కమ్యూనికేషన్ రంగం వారికి శుభప్రదం. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): వేడుకలకు ఖర్చు చేస్తారు. ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పెన్షన్, మ్యూచువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్‌మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు. చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. చిన్నారుల విజయం అనందం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా ఉంటుంది. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం లభిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): స్పెక్యులేషన్లు లాభిస్తాయి ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విందుల్లో పాల్గొంటారు. వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. లేదా వారి నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



గడిచిన కాలానికి
ప్రోగ్రెస్ రిపోర్ట్...

- జీవన జ్ఞాపకాలకు అక్షరాల పాది... డైరీ
- అందుబాటులోకి రకరకాల డైరీలు
- డైరీ రాయడంలో జాగ్రత్తలు అవసరం

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

మన జీవితం అడుగు జాడలను డైరీ పదిలపరుస్తుంది. గోడ మీద క్యాలెండర్ మారిపోతుంది. అయితే 365 రోజులు మనతోనే గడిపిన డైరీ మాత్రం 2017 సంవత్సరంలోని ఆలోచనలు, అక్షరాలను కొత్త సంవత్సరానికి ప్రోగ్రెస్ రిపోర్ట్ అందిస్తుంది. మనం పాత సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు, సంకల్పాలు సాధించిన విజయాలు, ఓటములు, అగిపోయిన సంకల్పాలు మరోసారి గుర్తు చేస్తుంది.. కొత్త సంవత్సరానికి కొత్త అందాలతో డైరీలు మార్కెట్‌లోకి వచ్చాయి.

● డైరీలో అక్షరాలను ఇలా మొదలు పెడదాం..

మార్కెట్‌లోకి అందమైన రంగురంగుల డైరీలు వచ్చాయి. ఆ డైరీ మీ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలాగా ఉండాలి. డైరీ రాసేందుకు ప్రతిరోజు ఒక నిర్దిష్టమైన సమయాన్ని ఏర్పాటు చేసుకోవడం మంచిది. చాలా మంది ఏం రాయాలో తోచక ప్రారంభించిన వారం రోజులకే ముగిస్తారు. కొందరు చిట్టా పద్దులు, వడ్డీ లెక్కలకు డైరీలను పరిమితం చేస్తారు. డైరీలో ప్రతిరోజు ఎక్కడ ఉన్నారు, ఏ సమయంలో ఉన్నారు, మీకు కలిగిన అనుభూతులు రాసుకోవాలి. కానీ పాత పుస్తకాలతోపాటు డైరీలను కూడా కిలోల చొప్పున అమ్మివేస్తారు. కానీ డైరీలను మన జీవన ప్రయాణానికి దిక్సూచిగా భావించి భద్రపరచుకోవాలి.

● ఆధునిక హంగులు వచ్చినా.. కాలం చెల్లని డైరీలు..

ఆధునిక సాంకేతిక అవసరాలు పెరిగిన తర్వాత డైరీ విధానంపై యువత ఆసక్తి చూపడం లేదు. ఈ డైరీపై ఆసక్తి చూపుతున్నారు. ఎలాంటి వ్యయప్రయాసలకు ఇబ్బంది లేకుండా, సురక్షితంగా ఈ డైరీ ఉపయోగపడుతుంది. పాతబడడం, చిరిగిపోయే సమస్యలు ఉండకపోవడంతో కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్లెట్‌లలో డైరీ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకొని రాసుకుంటున్నారు. వాటిల్లో పెట్టే పాస్‌వర్డ్ ద్వారా మరొకరు డైరీని చదివే వీలు ఉండదు.

● డైరీ వల్ల ప్రయోజనం ఏమిటి..

మనం ఎవరితోనూ పంచుకోని ఆనందాలు, బాధలను డైరీతో పంచుకోవచ్చు. దయార్ధ్ర హృదయంతో చెప్పే మంచిమాటలు ఎన్నో మనం డైరీల్లో పొందుపరుస్తాం. గుండెను పిండేసే చేదు అనుభవాలను, ఆవేదనలను రాసుకుంటాం. డైరీ రాయడం వల్ల యేడాది కాలంలో మనం అనుభవించిన ఇబ్బందులు, వేదనలు, ఆనందాలన్నీ అందులో నిక్షిప్తమై మన జీవితసారాన్ని మనకూ మన వారసులకు చేరవేస్తాయి.

● జాగ్రత్తలు తప్పనిసరి...

ఒకరి డైరీ చదవడం సభ్యత కాదనే నానుడి కుటుంబ సభ్యులతోపాటు సమాజం అంగీకరిస్తున్న వాస్తవం. కానీ ఆ విషయాలను మరిచి కొందరు చదవడానికి ప్రయత్నిస్తారు. డైరీని జాగ్రత్తగా పెట్టుకోవడం మంచిది. డైరీ వ్యక్తిగతమని, ఎవరూ చదవవద్దని హెచ్చరించవచ్చు. కుటుంబ సభ్యులు, ఆత్మీయుల గురించి నెగిటివ్ విషయాలు డైరీలో రాయకపోవడం మంచిది. రాయాల్సి వస్తే బాగా ఆలోచించడం మంచిది. భవిష్యత్‌లో గొడవలు వచ్చే అవకాశాలు కూడా లేకపోలేదు. ఎవరికి డైరీ దొరికినా ఎట్టి పరిస్థితుల్లో చదవకుండా మొదటి పేజీలోని చిరునామా చూసి పంపించడమో, ఫోన్ చేసి అందించడమో చేయాలి.





- యువత కొత్త ట్రెండ్
- ఫ్యామిలీతో ఎంజాయ్‌కి ప్రాధాన్యం
- డ్రంకెన్ డ్రైవ్, డీజేల నిషేధంతో మార్పు
- కొత్త సంవత్సరం వేడుకలకు యువత ఏర్పాట్లు
- బిర్యానీ పాయింట్‌ల ఆఫర్లు....
- మద్యం దుకాణాలు బిజీబిజీ....

పాడగించిన సమయం



న్యూ ఇయర్ జోష్

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

కాలం వదిలిన జ్ఞాపకాలు మిగిల్చి 2017 మరికొన్ని గంటల్లోనే వెళ్లిపోనుంది. 2018కి నయా జోష్‌తో స్వాగతం పలకడానికి వయో భేదం లేకుండా అందరూ సిద్ధమవుతున్నారు. న్యూ ఇయర్ వేడుకలపై పోలీస్ నిఘా ఉండడంతో యువత ఈసారి సంబురాలను సరికొత్తగా ప్లాన్‌చేసుకుంటోంది. కాలనీల్లో, కొన్ని కుటుంబాలు కలిసి ఈసారి కొత్త వేడుకలను ఉమ్మడిగా చేసుకుంటున్నారు. డ్రంకెన్ డ్రైవ్, పోలీసుల తనిఖీల ఇబ్బందుల ఆంక్షలను దృష్టిలో పెట్టుకొని యువకులు తమ ఫ్యామిలీలతో కలిసి సంబురాల జరుపుకుంటుండడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఇంట్లో వీలుకాని యువకులు హైదరాబాద్, బెంగుళూరు, గోవా లాంటి ప్రాంతాలకు వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. అర్ధరాత్రి డిసెంబర్ 31న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబురాలకు సర్వం సిద్ధం చేస్తున్నారు.

కేకులకు
భలే గిరాకీ...

- ప్రారంభమైన కొనుగోళ్ల సందడి
- కిటకిటలాడుతున్న బేకరీలు



కరీంనగర్ కల్చరల్, సుభాష్‌నగర్/జగిత్యాల టౌన్, డిసెంబర్ 28: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ప్రతియేటా డిసెంబర్ 31, జనవరి 1న కేకులు కట్ చేయడం ఆనవాయితీగా వస్తోంది. యువత, పిల్లలు తప్పక రాత్రైనా, పగలైనా ఈ తంతు నిర్వహించాల్సిందే. ఈ క్రమంలో గురువారం రాత్రి నుంచే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనుగోళ్ల సందడి ప్రారంభమైంది. దీంతో ఇప్పటికే ఉన్న బేకరి షాపులతోపాటు కొత్తకొత్తగా కేకుల స్టాళ్లు వెలిశాయి. గుడ్డు వేయకుండా కేవలం పాలు, వెన్న, మైదా, గోధుమ పిండితో తయారు చేసే కేకులు కూడా లభ్యమవుతున్నాయి. కొన్ని స్టాళ్ల వద్ద కేకు కొంటే థమ్స్ ఆప్ వంటి శీతల పానీయాలను ఫ్రీగా అందజేస్తుండటంతో గిరాకీ బాగా సాగుతోంది. విద్యార్థులు, యువతైతే తమ విద్యాలయాల్లో, బంధుమిత్రుల ఇళ్లలో కేకులు కోసి వేడుకలు జరుపుకునేందుకు సిద్ధమవుతతున్నారు. ఒక్కో కేకు నాణ్యత, ఆకృతి, పరిమాణాన్ని బట్టి 100 రూపాయల నుంచి 500 వరకు లభ్యమవుతున్నాయి. ఇందులో మామూలు కేకులతోపాటు బట్టర్, పల్ఫ్, కూల్ కేకులు కూడా అమ్ముతున్నాయి..





రుమాలి రోటీ, చికెన్ వెరైటీలు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న కేకులు

● మద్యం షాపులు బిజీ బిజీ...

జిల్లా అంతటా కొత్త సంవత్సరం సందడి అప్పుడే మొదలైంది. మద్యం షాపులు బిజీబిజీగా మారనున్నాయి. మద్యం ప్రియులను దృష్టిలో పెట్టుకున్న ఎక్సైజ్‌శాఖ ఈ సంవత్సరం కూడా మద్యం దుకాణాలను ఆర్ధరాత్రి దాటే వరకు తెరిచి ఉంచే విధంగా చర్యలు తీసుకున్నారు. కొంతకాలంగా నూతన సంవత్సర వేడుకల్లో మద్యం విక్రయాల క్రేజ్ వీపరీతంగా పెరిగింది. గత సంవత్సరం జిల్లాలో రూ.2 కోట్ల వరకు మద్యం విక్రయాలు జరిగాయి. ఈ సారి కూడా మద్యం విక్రయాలు జోరుగా సాగుతాయని భావించి వైన్స్ యజమానులు నిల్వలు పెంచారు.



● బిర్యానీ పాయింట్లలో ప్రత్యేక ఆఫర్లు...

కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జరుపుకునే ధావత్‌లకు బిర్యానీ పాయింట్‌ల నిర్వాహకులు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని పట్టణాలతోపాటు రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రం, వేములవాడ, మండల కేంద్రాల్లో ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసి ఆఫర్లు ఇస్తున్నారు. సిరిసిల్ల, కరీంనగర్‌లో చికెన్, మటన్ కాకుండా ఫ్రాన్స్, ఫిష్ బిర్యాణీలు ప్రత్యేక ఆకర్షణగా పెట్టారు. ఫుడ్ బిజినెస్ దాదాపు రూ.50లక్షల వరకు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇక న్యూఇయర్ వేడుకకు కేక్‌ల అమ్మకాలు జోరందుకున్నాయి. కొత్త సంవత్సరం వేడుకలకే దాదాపు రూ.25 లక్షల వరకు కేక్‌ల బిజినెస్ జరిగే అవకాశం ఉంది. 50 నుంచి 500 వరకు రకరకాల డిజైన్లలో కేక్‌లను సిద్ధం చేస్తున్నారు.

రంగులు నింపండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. ఒంటె
2.camel
3. ऊँट




తేట తెలుగు

కౌశలం = నేర్పు

అనలం = నిప్పు

సలిలం = నీరు

వైనం = విధం



వారిద్దరూ చిన్న పిల్లలు. అక్కాచెల్లెళ్లు. ఇంకా ఆట పాటలతో కాలం గడిపే పసితనపు ఛాయలైనా వదలిపోలేదు. కానీ ఇంత చిన్న వయసులోనే సేవా భావనతో తమ పెద్దమనసును చాటుకుంటున్నారు. ఆ చిన్నారులు తమ సొంత ఇంటి లోనే గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి తోటి విద్యార్థులకు పుస్తకాలు చదువుకునే అవకాశం కల్పిస్తున్నారు ఆ అక్కాచెల్లెళ్లు.

పేద విద్యార్థుల కోసం పిల్లల పుస్తకాలయం!





మనస్వి దుగార్ వయసు 12 ఏళ్లు. సుహాసిని దుగార్ వయసు 9 ఏళ్లు. ఈ అక్కాచెల్లెళ్లు ఇద్దరు కోల్‌కతా, బాలీగంజ్, దోవర్‌లోని తమ ఇంటిలో, ఓ గదిలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. 300 చ. అడుగుల విస్తీర్ణం ఉంటుంది. ఈ గ్రంథాలయంలో సైన్స్, చరిత్ర, భూగోళ శాస్త్రం, ఇంగ్లీష్ కథలు లాంటి వివిధ రకాల పుస్తకాలు వెయ్యికి పైగా ఉన్నాయి. సోమవారం నుంచి శనివారం వరకు ఈ గ్రంథాలయం తెరచి ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం 11 గం. నుంచి రాత్రి 7. గం. వరకు పిల్లలు పుస్తకాలు చదువుకోవచ్చు. తొలుత ఈ చిన్నారులు పేద విద్యార్థులకు పుస్తకాలు కొనివ్వాలనుకున్నారు. కానీ అలా చేస్తే తక్కువ మందికే సహాయం చేయగలమని భావించారు. తల్లి శీతల్ దుగార్ సహాయంతో దగ్గర్లోని సెయింట్ లారెన్స్ స్కూల్, సుశీలా బిర్లా స్కూల్ నుంచి ఇక్కడకు అన్ని వయసుల పిల్లలు వస్తున్నారు. వారికి నచ్చిన పుస్తకాలు చదువుకుంటున్నారు. వారి దగ్గర నుంచి ఎలాంటి ఫీజు, సభ్యత్వ రుసుం తీసుకోవటం లేదు. మనస్వి, సుహాసినిల సేవాభావాన్ని అందరూ ప్రశంసిస్తున్నారు.

పద్యం

ఎప్పుడు సంపదకలిగిన
నప్పుడు బంధువులు వత్తు రది యెట్లన్నన్
తెప్పలుగ జెరువు నిండిన
కప్పలు పదివేలు చేరు గదరా సుమతీ!

భావం : చెరువు నిండుగా ఉన్నప్పుడు కప్పలు ఉన్నట్లే, సంపద ఉన్న చోట బంధువులు, మిత్రులు వంద మంది చేరుతారు.

పొడుపు కథలు

చెట్టుకు కాయని కాయ
కరకరలాడే కాయ
తడిస్తే గుప్పెడు
ఎండితే బుట్టెడు

దారి కనుక్కోండి



నోరు తిరుగుతోందా?

The thirty three thieves thought that they thrilled the throne through out thursday.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. కెట్‌క్రి ▶ ....
2. ఫుబాట్‌ల్ ▶ ....
3. బావాలీల్ ▶ ....
4. ట్‌బాస్కెల్‌బా ▶ ....
5. గ్‌జంలాంప్ ▶ ....


సామెతలు

అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లు
ఆకాశానికి నిచ్చెన వేసినట్లు

జవాబులు

జంతర్‌మంతర్ : 1. క్రికెట్ 2. ఫుట్‌బాల్ 3. వాలీబాల్ 4. బాస్కెట్‌బాల్ 5. లాంగ్‌జంప్
పొడుపు కథలు : కజ్జికాయ, దూది

బొమ్మ గీయండి



సూక్తి

మనకున్న దానితో సంతృప్తి పడటం ఉత్తమమే కానీ, మనకున్న జ్ఞానం చాలనుకోవడం అజ్ఞానం.

- సర్వేపల్లి రాధాకృష్ణన్



MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR 10.00,1.05,4.10,7.15,10.20
PVR బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR 10.05,1.25,4.20,7.55,10.50
PVR 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30

INOX 10.00,1.40,4.15,7.20,10.40
Cinemas AMEERPET 11.30,1.30,7.45,10.45
Cinemas 10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis 9.45,1.10,3.55,7.55,10.15

Cinépolis ATTAPUR 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN 10.30,1.40,4.20,7.30,10.20
ASIAN కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20

ASIAN CINEPRIDE మూసాపేట - 11.30,2.30,6.30,9.30
ASIAN 10.45,1.40,4.20,7.35,10.10
ASIAN RADHIKA 10.45,1.40,7.35,10.15
ASIAN SHIVA GANGA ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15

MULTIPLEX KVK 11.00,1.45,4.45,7.45,10.45
ASIAN SHAH చింతల్ - 2.15,9.15
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజిని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజిపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెఎం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజి - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదర్గ్

SUPER DUPER HIT...
నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

వెంకటాద్రి
70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.15,2.15,6.15,9.15

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30

PVR FORUM MALL ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 11.00 AM

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.00,9.00

వెంకటరామ 70 ఎ/సి - వరంగల్

సుందర్ మ్యాక్స్ 70 ఎ/సి - ఖమ్మం

శివ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్

తిరుమల (విఆర్‌డిఆర్) - సూర్యాపేట

శకుంతల 70 ఎంఎం ఎ/సి - కోదాడ

SBK FILM CORPORATION
9550819036 / 9866177475

THRILLING HIT... నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.15,6.00,9.00

ASIAN 10.40,1.45,4.30,7.40,10.30

ASIAN కూకట్‌పల్లి - 10.40,1.30,7.30

ASIAN 10.30,4.40,7.30,10.30

ASIAN RADHIKA కాప్రా - 10.35,4.35,10.30

ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM

ASIAN చింతల్ - 11.30,6.30

PVR 11.00,4.30,11.00

PVR బంజారాహిల్స్ 11.00,7.25

PVR 11.30,5.15,11.00

PVR 1000,1.15,4.30,7.45,11.00

PRASADS ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45

INOX 11.00,2.30,6.00,9.30

INOX 10.00,3.10,10.10,

Cinemax AMEERPET అమీర్‌పేట - 10.15,1.00,7.20

Cinemax SHAMEERPET శామీర్‌పేట - 11.00,4.40

Cinépolis కూకట్‌పల్లి - 10.30,6.45,9.30

Cinépolis సిసిపిఎల్ - 10.00,6.40,10.10

Cinépolis 10.30,1.20,7.30,10.45

TIVOLI - 11.00,1.40,7.40,10.20

Cine Planet 10.35,1.20,7.35,10.20

దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00

11.15,2.15,9.15

Cinetown మియాపూర్ - 11.15,6.15,9.15

MULTIPLEX KVK ఎల్.బి.నగర్ 11.00,4.30

ASIAN హన్మకొండ - 11.00,4.40,1015

GEETHA ASIAN నిజామాబాద్ - 10.30,4.30,10.30

ప్రతిమ ఎ/సి - కరీంనగర్

ఎస్2 సినిమాస్ - వరంగల్

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00

శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

దేవి 70 - వరంగల్	లక్ష్మి ఎ/సి - మంచిర్యాల	సాయిబాబా - షాద్‌నగర్	ఓంకార్ - భువనగిరి
అమృత - హన్మకొండ	వెంకటేశ్వర - నిర్మల్	వెంకటేశ్వర - వనపర్తి	రంగ ఎ/సి - కోదాడ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	శ్రీనివాస - జగిత్యాల	దేవి ఎ/సి - జడ్చర్ల	తేజ మ్యాక్స్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కరీంనగర్	శ్రీనివాస - గోదావరిఖని	పార్థసారథి - కల్వకుర్తి	లక్ష్మి 70 - తాండూర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	పరమేశ్వరి - కొత్తగూడెం	సత్యలక్ష్మి - అచ్చంపేట	వెంకట్రామ - మహబూబాబాద్
దేవి - నిజామాబాద్	వేణుగోపాల్ - పాల్వంచ	భవాని 70 - కొత్తకోట	
పివిఎన్ - నల్గొండ	శ్రీనివాస - సత్తుపల్లి		

ASIAN ENTERPRISES **ASIAN ENTERPRISES RELEASE**

ఎన్‌టీపీసీలో అలరించిన ఫ్లాష్‌మోబ్


మాట్లాడుతున్న సీపీ విక్రమ్‌జిత్‌దుగ్గల్

గోదావరిఖని, డిసెంబర్ 30: మహిళలు, యువతులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని శనివారం మేడిపల్లి చౌరస్తాలో విద్యార్థులు ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. మహిళలు, యువతులపై జరుగుతున్న దాడులు, బాలకార్మిక వ్యవ స్థ, సేవ్‌గర్ల్ నేపథ్యంలో విద్యార్థులు రోడ్డుపై నృత్యాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జిత్‌దుగ్గల్ ఆడశిశువులను రక్షించుకోవాల్సిన అవసరం ఉన్నదని, యువతులపై యాసిడ్‌దాడులు సిగ్గుచేటన్నారు. ఈసందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులను సీపీ అభినందించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ లాఅండ్ ఆర్డర్ రవికుమార్, సీఐ వాసుదేవరావు, ఎస్సై చంద్రకుమార్‌తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు 'ఖని'లో రాష్ట్ర స్థాయి
వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు సెలక్షన్స్

లక్ష్మీనగర్, డిసెంబర్ 30: గోదావరిఖని సింగరేణి స్టేడియం గ్రౌండ్‌లోని సీఈఆర్ క్లబ్‌లో సోమవారం తెలంగాణ జిల్లా స్థాయి సబ్ జూనియర్, జూనియర్, అండర్-17, అండర్-20 బాలబాలికల వెయిట్ లిఫ్టింగ్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్టు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు క్రీడాకారులు ఆధార్‌కార్డు, కళాశాల, పాఠశాల బోనోఫైడ్ ప్రిన్సిపాల్ సంతకం, స్టాంప్‌తో హాజరుకావాలని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు గోదావరిఖనిలో జనవరి 6, 7, 8 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇతర వివరాల కోసం 9494436104, 9494436108 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

జోనల్ వర్క్‌షాప్ ఎదుట ఈయూ ధర్నా


ధర్నా చేస్తున్న ఈయూ నాయకులు

టవర్‌సర్కిల్, డిసెంబరు 30: కరీంనగర్ ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్‌లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శనివారం నగరంలోని జోనల్ వర్క్ షాప్ ఎదుట ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ) జోనల్ వర్క్‌షాప్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వర్క్‌షాప్‌లోని అన్ని కేటగిరీల్లోని ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వీరయ్య, సురేందర్, ఆంజయ్య, సురేశ్; లచ్చయ్య, కార్మికులు పాల్గొన్నారు.

సాహిత్య, సాంస్కృతికరంగాల్లో ఖ్యాతి

● కవిత్వం, కళల్లో 2017లో అద్భుత ప్రగతి

కరీంనగర్ కల్చరల్, డిసెంబర్ 30: ప్రాంత వైభవాన్ని పరివ్యాప్తం చేయడంలో సంపూర్ణ భాగస్వామ్యం వహించే సాహిత్య, సాంస్కృతిక కళా రంగాల్లో కరీంనగర్ జిల్లా సుస్థిర స్థానం సంపాదించుకుంది. 2017లో ఎన్నో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. జిల్లా సాహితీవేత్తలు, కళాకారుల తమ ప్రతిభను దశ దిశలా చాటారు.

● పలు సాహితీ కార్యక్రమాలు

తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో అలిశెట్టి స్మారక పురస్కారాన్ని తౌటు నాగభూషణకు అందించారు. కవిత్వ కార్యశాలను నిర్వహించారు. సంస్థ తరపున మెరుగు ప్రవీణ్ జీవన ప్రయాణం, దామెరకుంట శంకరయ్య, సారలమ్మ పదాలు, బీఎస్ రాములు దీర్ఘ కవిత్వం, బూర్ల వెంకటేశ్వర్లు రెండు పక్షులు-ఒక జీవితం పుస్తకావిష్కరణలు జరిగాయి. సెప్టెంబర్‌లో ఐదో జిల్లా మహాసభలను నిర్వహించగా ఇందులో డాక్టర్ జయధీర్ తిరుమల్‌రావు, భాషావరణం, శ్రీదాస్యం లక్ష్మయ్య గునుగుపూవ్వు కవిత్వం, లక్ష్మయ్య కథలు, మానేటి కైతల ఊట పేరుతో సినారె స్మృతి కవిత్వం, అన్నవరం దేవేందర్ ఇంటి దీపం, బువ్వకుండ పుస్తకాల ఆవిష్కరణలు జరిగాయి. సాహితీ సోపతి ఆధ్వర్యంలో జడ్పీ హాల్‌లో ఒకే వేదికపై డాక్టర్ నలిమెల భాస్కర్ ఉత్తమ పది మళయాల నూరేళ్ల కథలు, అద్దంలో గాంధారి, జూకంటి జగన్నాథం పస పుస్తకం, నారాయణశర్మ రాసిన సాధారణ, వ్యక్తీకరణ పుస్తకాలు, చిల్ల మల్లేశం రాసిన స్మశానం లోంచి పుస్తకాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ నలిమెల భాస్కర్ రాసిన తెలంగాణ భాష దేశ్యపదాలు, తోట నిర్మలారాణి రాసిన ఒక చినుకు కోసం పుస్తకావిష్కరణ జరిగింది. ఈ రెండు సంస్థల ఆధ్వర్యంలో పలువురు కవుల వర్ధంతులు, జయంతులు నిర్వహించారు. సమైక్య సాహితీ ఆధ్వర్యంలో వినూత్నంగా సాహితీయాత్ర పేరుతో కవులు, రచయితల స్వగ్రామానికి వెళ్లి వారికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించారు. పద్యకవి వఝ్జల రంగాచార్య షష్ఠిపూర్తి సంచిక పరిచయ సభ జరిగింది.



● అవార్డులు.. ఉత్సవాలు

కళారంగంలో భాగంగా కళాభారతిలో ఫోక్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గ్రామీణ కళాజ్యోతి అవార్డుల ప్రదానం, కోలాట మహోత్సవం జరిగింది. ఇదే వేదిక మీదుగా బాలల సంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో బాలోత్సవ-2017 నిర్వహించారు. ప్రభుత్వం తరపున జానపద జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాంస్కృతిక కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో వీణవంకలో కళాస్రవంతి అవార్డుల ప్రదానం జరిగింది. రామకృష్ణ వివేక సేవా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యువ, భక్త సమ్మేళనాన్ని పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించారు.

● నింగికెగిసిన విశ్వంభరుడు

ఈ యేడు ప్రపంచం గర్వించదగ్గ ప్రముఖ కవి డాక్టర్ సి నారాయణ రెడ్డితోపాటు పలువురు కళాకారులు చుక్కా సత్తయ్య, వైదుల్లాఖాన్, కోడూరి రవీందర్‌గౌడ్, ఆవునూరి సమ్మయ్య మృతిచెందడం సాహితీ , కళా రంగాలకు తీరని లోటు మిగిల్చింది.

● వాసాల నర్సయ్యకు కేంద్ర బాల సాహిత్య అకాడమీ అవార్డు

బాల సాహితీవేత్త వాసాల నర్సయ్యకు కేంద్ర బాల సాహిత్య అకాడమీ అవార్డు దక్కగా జిల్లాకు చెందిన మరో ప్రముఖ సంస్కృత పండితుడు మహాకవి శ్రీభాష్యం విజయసారథికి రాష్ట్ర ప్రభుత్వం విశిష్ట సంస్కృత సాహిత్య పురస్కారం దక్కింది. జిల్లాలోని అన్ని సాహితీ సంస్థల ఆధ్వర్యంలో శ్రీభాష్యం విజయసారథికి సంస్కృత కవితా పంచానన బిరుదుతోపాటు ఘనసన్మానం జరిగింది. ఈ యేడు ప్రభుత్వం నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలు యావత్‌ఖ ప్రపంచానికే తలమానికంకాగా జిల్లాకు చెందిన ఎందరో కళాకారులు తమ కళారూపాలను ప్రదర్శించారు. పలువురు సృజనకారులు, సాహితీవేత్తలు కీలక భూమిక పోషించి తెలంగాణప్రాంత సాహిత్య విశిష్టతను చాటి చెప్పారు.



శ్రీభాష్యం విజయ సారథికి రాష్ట్ర ప్రభుత్వ విశిష్ట సంస్కృత సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న సీఎం కేసీఆర్

కరీంనగర్ బ్రిడ్జి తెలంగాణకే మణిహారం

● రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కరీంనగర్ టౌన్/టవర్‌సర్కిల్, డిసెంబరు 30: కరీంనగర్ సస్పెన్షన్ బ్రిడ్జి (తీగల వంతెన) తెలంగాణకే మణిహారం కానున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మానేరు నదిపై 149 కోట్ల రూపాయలతో కేబుల్ స్టెయిడ్ (తీగల వంతెన), 34 కోట్లతో కమాన్ నుంచి సదాశివపల్లి వరకు నాలుగు వరుసల రహదారి పనులకు రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హౌసింగ్‌బోర్డు చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలతో ఇరిగేషన్ ప్రాజెక్టులను, జాతీయ రహదారులను నిర్మిస్తోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే వేలాది ఎకరాలకు నీళ్లు వస్తాయని, అందరి దాహార్తి తీరుతుందని, కాళేశ్వరుడి రూపంలో సీఎం కేసీఆర్ మనకు సాగు, తాగునీరు అందిస్తున్నారని మంత్రి తుమ్మల తెలిపారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ముఖ్యమంత్రులు వచ్చి ఈ పథకాలను అధ్యయనం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం గొల్ల, కురుమలకు 35 లక్షల గొర్రెలను పంపిణీ చేసిందన్నారు. రైతులకు జనవరి 1 నుంచి 24 గంటల ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నామని, దేశంలో 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. లక్షా 60 వేల కోట్ల బడ్జెట్ పెడితే ప్రతిపక్షాలు నోరెళ్లపెట్టాయన్నారు. పార్టీలకతీతంగా జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లుతున్నామన్నారు. ఉద్యమసమయంలో వెన్నుదన్నుగా నిలిచి తెలంగాణ రాష్ట్ర అవతరణకు దోహదపడిన కరీంనగర్ జిల్లాకు ముఖ్యమంత్రి ఏది అడిగినా కాదనకుండా ఇస్తారని, ఆయన జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రుణం తీర్చుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుప్పిగంతులేసినా అధికారంలోకి రాలేదని, వారి భవిష్యత్ ఆంధకారమేనని మంత్రి తుమ్మల జోస్యం చెప్పారు. రాష్ట్రంలోని 119 మంది శాసనసభ్యులకు 100 కోట్లు మాత్రమే మంజూరు చేస్తే, కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ మాత్రం 370 కోట్ల రూపాయలు దొంగిలించుకువచ్చారన్నారు. కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్ ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసి మూడు వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు తీసుకువచ్చారని, ఇప్పటికే 12 వందల కోట్ల రూపాయలు మంజూరయ్యాయని చెప్పారు. కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ కోరిక మేరకు కరీంనగర్ రాజీవ్‌రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు చేస్తామని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు.



మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు బొకే అందజేస్తున్న ఎమ్మెల్యే



మానేరు వాగులో పరిశీలిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ హౌరా బ్రిడ్జి చూస్తే కలకత్తా నగరం గుర్తుకు వస్తుందని ఇప్పుడు ఈ సస్పెన్షన్ బ్రిడ్జి చూస్తే కరీంనగర్ గుర్తుకు వస్తదని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ సస్పెన్షన్ బ్రిడ్జికి మానేరు, కేసీఆర్ సస్పెన్షన్ బ్రిడ్జిగా నామకరణం చేయాలని అన్నారు.

● జిల్లాను నంబర్‌వన్‌గా నిలుపుతాం:

- మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్ అంటే ముఖ్యమంత్రికి ఎనలేని అభిమానం. అందుకే 2, 3 జిల్లాలకు ఇచ్చే నిధులను మన జిల్లాకు మంజూరు చేశారని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. జిల్లా రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో ఉండే విధంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గుజరాత్ సబర్మతి రివర్ ఫ్రంట్ తరహాలో కరీంనగర్‌లో ఎల్ఎండీ వద్ద 506 కోట్ల రూపాయలతో మానేరు రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేసేందుకు త్వరలో శంకుస్థాపన చేస్తారని మంత్రి ఈటల తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 శాసనసభ స్థానాలను గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా ఆందజేస్తామని మంత్రి ఈటల తెలిపారు. జడ్పీ ఛైర్ పర్సన్ తీగెల వంతెనను చూసేందుకు కలకత్తా హౌరా బ్రిడ్జికి వెళ్లాల్సి వచ్చేదని, అలాంటి తీగెల వంతెన కళ్లముందే చూస్తామని ఎవరు ఊహించలేదని అన్నారు.

● ఎంఆర్ఎఫ్, సస్పెన్షన్ బ్రిడ్జితో కంపెనీలు కరీంనగర్‌పై దృష్టిసారిస్తాయి..

- గంగుల కమలాకర్, కరీంనగర్ ఎమ్మెల్యే

మానేరు రివర్‌ఫ్రంట్, సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే కంపెనీలు కరీంనగర్‌వైపు చూస్తాయని, ఇక్కడ కంపెనీలు ఏర్పాటు చేస్తే స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. విదేశీ సాంకేతిక పరిజ్ఞానం తో నిర్మించనున్న ఈ బ్రిడ్జి టాటా కంపెనీకి అప్పగించినట్లు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ధ్వంసమైన రోడ్లను అభివృద్ధి చేసేందుకు హౌసింగ్ బోర్డు కాలనీని మంత్రి తుమ్మల దత్తత తీసుకొని 10 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని కోరారు. రాజీవ్‌రహదారిపై ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు ఫ్లైఓవర్ నిర్మాణానికి 25 కోట్ల రూపాయలను ఇవ్వాలని కోరారు. ఇప్పటి వరకు ఎన్ని నిధులు అడినా నో అనకుండా ఇస్తున్నందున మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఈటల రాజేందర్‌కు రుణపడి ఉంటామని అన్నారు. త్వరలో హౌసింగ్ బోర్డు చౌరస్తా నుంచి కార్ఖానగడ్డ నాకా చౌరస్తా వరకు ఫోర్‌లైన్ పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే గంగుల తెలిపారు. ఐడీసీ ఛైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలోనే కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ శశాంక, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ అక్బర్ హుస్సేన్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రమేశ్, , జడ్‌పిటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సస్పెన్షన్ బ్రిడ్జి నమూనాను పరిశీలిస్తున్న నాయకులు

భక్తిరసామృతం.. భాగవతం..



ప్రవచనం చేస్తున్న మంగళంపల్లి వేణుగోపాలశర్మ

● వైశ్యభవన్‌లో ఏడోరోజు భాగవత సప్తాహం

కరీంనగర్ కల్చరల్, డిసెంబరు 30: భక్తిరసామృతమే భాగవతమని మంగళంపల్లి వేణుగోపాల శర్మ అన్నారు. శ్రీలక్ష్మీగణేశ్ ఛండీసేవా పరివార్ ఆధ్వర్యంలో వైశ్యభవన్‌లో శనివారం ఏడో రోజు శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచనం చేశారు. భాగవతాన్ని చదివితే వైదిక ఆధాత్మిక న్యాయ ధార్మి క శాస్త్ర అంశాలన్ని స్పష్టం అవుతాయని అన్నారు. భాగవతంలోని పలు అంశాలను, కథలను మనోహరంగా వివరించారు. సంగీత దర్శకుడు కెవి శర్మ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నమయ్య గాన లహరి అలరించిం ది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చకిలం చంద్రికాహరిశంకర్, వాసాలమర్రి రాజేందర్, ఓంసాయిశ్రీనివాస్, బాసెట్టి లక్ష్మణ్, డి రమేశ్, రామక విఠల్‌శర్మ, గౌరిశెట్టి రాజేందర్‌తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

● నేడు గాయత్రి హవనం, రుక్మిణి కల్యాణం..

సప్తాహ ప్రవచనంలో భాగంగా ఆదివారం ఉదయం 10 గంటలకు గాయత్రి హవనం, రుక్మిణి కల్యాణం, వ్యాస పూజ జరుగుతాయని అనంతరం అన్నదానం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్ : ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు
ఇండేన్, హెచ్‌పీ : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

ఏజన్సీ పేరు	ఫోన్ నంబర్లు	ఆన్‌లైన్ బుకింగ్ నెంబర్లు
గంగా(హెచ్‌పీ)	2228274	9666023456
భార్గవి (హెచ్‌పీ)	2240751	9666023456
ప్రశాంత్(ఇండేన్)	2240764	9848824365
నిర్మల(భారత్)	2229144	9440156789
ఓం శ్రీ సాయిరాం(భారత్)	2225222	9440156789

వసుంధర(భారత్)
ఫోన్ : 2259599
బు.నె : 9440156781
ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేందుకు అన్ని ఏజెన్సీలలో 24 గంటల సౌకర్యం
-కరీంనగర్, క్రైం

లక్ష్యం.. లక్ష 7వేల 347పనిదినాలు

- నీటి సంరక్షణ పనులకే అధిక ప్రాదాన్యం
- 2018 ఉపాధి హామీ ప్రణాళిక ఖరారు

కొత్తపల్లి, డిసెంబరు 29: ప్రతి కుటుంబానికి వంద రోజుల పని కల్పించే దిశగా ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. ఇందులో భాగంగా ప్రతి ఏటా గ్రామాలవారీగా పనుల కోసం ప్రణాళికలను రూపొందిస్తారు. 2018-19 ఏడాదికి సంబంధించిన ఉపాధి హామీ ప్రణాళికలను అధికారులు ఖరారు చేశారు. గ్రామాల్లో ఇప్పటికే గ్రామసభలు నిర్వహించిన ఉపాధిహామీ సిబ్బంది ప్రజాప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలను తీసుకుని పనులను గుర్తించారు. మండలంలోని 30 గ్రామాల్లో లక్ష 7వేల పనిదినాలను మంజూరు చేయగా 2కోట్ల59లక్షలు83వేల రూపాయలతో పనులు చేపట్టేందుకు అంచనాలు రూపొందించారు. మండలంలో గత సంవత్సరం లక్ష 7వేల 347పని దినాలను పూర్తి చేయగా రెండు


నర్సరి నుంచి మొక్కలను పంపిణీ చేస్తున్న ఉపాధి సిబ్బంది


కాలువల పూడిక తీస్తున్న ఉపాధి కూలీలు


స్మశాన వాటిక మోడల్ (ఫైల్)

కోట్ల 53లక్షల లక్షల రూపాయల నిధులను ఖర్చు చేశారు. ఇందులో కూలీలకు వేతనం కింద కోటి74లక్షల57వేల రూపాయలను చెల్లించారు.

● నీటి సంరక్షణ పనులకే అధిక ప్రాధాన్యం..

మండలంలో చేపట్టే ఉపాధి పనుల్లో నీటి సరంక్షణ కోసమే అధిక ప్రాధాన్యం కల్పించారు. నీటి ఊట కుంటలు, ఫాంపాండ్‌ల నిర్మాణం, నీటి నిలువ కందకాలు, పంట కాలువలు, ఫీడర్ చానళ్ల మరమ్మతులు, చేపల పెంపకం కుంటల తవ్వకం, ఎరువుల గుంతలు, కంపోస్టు ఎరువుల తయారీ, తదితర పనులను చేపట్టనున్నారు. అదేవిధంగా పశుగ్రాసం పెంపకం, శ్మశాన వాటికల నిర్మాణం, డంపింగ్ యార్డుల నిర్మాణం చేపట్టనున్నారు. కాగా శ్మశాన వాటికల నిర్మాణం పలు గ్రామాలలో పురోగతిలో ఉన్నాయి.

ప్రతి కూలీకి పనిదనాలు కల్పిస్తాం..

మండలంలో ప్రతి గ్రామంలోని పని అడిగిన ప్రతి వారికి పనులు కల్పిస్తాం. గ్రామాలలో ప్రజా ప్రతినిధుల సహకారంతో పనులను సకాలంలో పూర్తి చేస్తాం, ఇప్పటికే ఆయా గ్రామాలలో ప్రజా ప్రతినిధుల సాకారంతో పనులను గుర్తించాము. ఎస్ఆర్ఎస్‌పి కాలువల శుభ్రత, కాలవల నిర్మాణం చేశాం, అందరికి పూర్తి స్థాయిలో పని దినాలు కల్పిస్తాము.


శోభారాణి (ఏపీఓ)

నియామకపు ఉత్తర్వులు

కొత్తపల్లి, డిసెంబర్ 30: బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లికి చెందిన జెరిపోతుల శంకర్‌ను నియమిస్తూ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.


జే. శంకర్

ఏడుగురు మందుబాబుల పట్టివేత

కరీంనగర్ క్రైం, డిసెంబర్ 30 : కరీంనగర్ శివారులోని తీగలగుట్టపల్లి పరిసరాల్లో శనివారం నిర్వహించిన డ్రోన్‌కెమెరా ఆపరేషన్‌లో ఏడుగురు మందు బాబులు పట్టుబడ్డారు. ఎం. సతీష్, సహదేవ్ (తీగలగుట్టపల్లి), టి విష్ణు కరీంనగర్(పాతబజారు), ఎ మధు (సుభాష్‌నగర్), పి వినోద్ (హౌసింగ్‌బోర్డు కాలనీ), ఆర్ తిలక్ (కార్ఖానగడ్డకు చెందిన), ఎం సంజీవ్‌రెడ్డి (చైతన్యపురి)కి చెందిన వారిపై రూరల్ పోలీసు ఠాణాలో కేసులు నమోదు చేశారు.

దేశంలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుంది..

● రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల మంత్రి ఈటల రాజేందర్ ● 2.81లక్షలతో రహదారి పనులకు భూమి పూజ

కొత్తపల్లి, డిసెంబరు 30: అభివృద్ధిలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందని ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మండలంలోని సీతరాంపూర్‌లో రెడ్డి సంక్షేమ సంఘం ఫంక్షన్ హాల్ నుంచి తీగలగుట్టపల్లి ఎస్సీ కాలనీ వరకు రహదారి నిర్మాణానికి 2.82కోట్లు మంజూరు కాగా శనివారం భూమి పూజ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. మంత్రి మాట్లాడుతూ 57ఏళ్లల్లో ఎన్నో బాధలు పడ్డామన్నారు. మూడున్నరేళ్లలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక గొప్పగొప్ప పథకాలతో అగ్రగామిగా ఉన్నామని, దేశచిత్ర పటంలో నెంబర్-1గా నిలుస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధే కాదు, ప్రజల సంప్రదాయలను, పండుగలను కాపాడుకోవాలన్నారు. రెడ్డి హాస్టల్ రెడ్డిలకే కాకుండా పేద వారికి అండగా వెలసిందని, దానికి మరింత చేయూతనివ్వాలన్నారు. హైదరాబాద్‌లో స్థలం తోపాటు పది కోట్ల నిధులను ఇచ్చామన్నారు.


మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, ఐడిసి ఛైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, జెడ్పీ ఛైర్ పర్సన్ తుల ఉమ, గ్రందాలయ ఛైర్మన్ ఏనుగు రవీందర్, మైనారిటి సెల్ ఛైర్మన్ అక్బరుద్దీన్, మాజి ఎమ్మెల్యే వుచ్చిడి మోహన్‌రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘంఅధ్యక్షుడు ముద్దసాని లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు జంగిలి సాగర్, మల్లయ్య, సుధాకర్‌రెడ్డి, ఆయా విద్యాసంస్థల ఛైర్మన్‌లు వి.నరేందర్ రెడ్డి, కడారు అనంతరెడ్డి, నాయకులు వూట్కూరి రాధాకృష్ణ, మంజుల, బండ గోపాల్‌రెడ్డి, కాశెట్టి శ్రీనివాస్, కొమ్ము భూమ య్య, తదితరులు పాల్గొన్నారు.

సప్తగిరి పాఠశాలకు స్వచ్ఛ అవార్డు

కరీంనగర్ టౌన్: నగరంలోని సప్తగిరి హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల స్వచ్ఛ పాఠశాలగా ఎంపికైంది. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా నగరపాలక సంస్థ ఇటీవల నిర్వహించిన పాఠశాల స్థాయి పోటీల్లో ఈ పాఠశాల రెండో స్థానంలో నిలిచింది. దీనితో శనివారం స్వచ్ఛకరీంనగర్ 5కె రన్ అనంతరం మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, కమిషనర్ కె.శశాంకలు పాఠశాల కరస్పాండెంట్ ఎం.నగేశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.అనితరెడ్డిలకు ఈ అవార్డును అందజేశారు.

● 'స్వచ్ఛ హోటల్ అవార్డుకు 'న్యూపికాక్'

స్వచ్ఛ కరీంనగర్, స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ఇటీవల నగరపాలక సంస్థ స్వచ్ఛతపై వివిధ కేటగిరీల్లో విజేతలను ఎంపిక చేయగా స్వచ్ఛ హోటల్‌గా న్యూపికాక్ రెస్టారెంట్ అవార్డుకు ఎంపికైంది. శనివారం అవార్డుతోపాటు, ప్రశంసాపత్రాన్ని యజమానులకు అందజేశారు.

ఎల్లాపు ఉద్యోగుల సంఘ కార్యాలయం ప్రారంభం

కరీంనగర్ టౌన్: నగరంలోని వావిలాలపల్లిలో తెలంగాణ ఎల్లాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయాన్ని జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ శనివారం ప్రారంభించారు. సంఘం రూపొందించిన 2018 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిటైర్డు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, కరీంనగర్ డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు తుల రాజేందర్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచకొండ సత్యనారాయణరావు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కోదండరామ్ పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి మహాగర్జనకు తరలిన బీసీ నాయకులు

గణేశ్‌నగర్, డిసెంబరు 30: బీసీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వివిధ డిమాండ్స్ ప్రభుత్వం ముందు తీసుకెళ్లడానికి బీసీ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ వేదికగా చేపడుతున్న బీసీ విద్యార్థి మహాగర్జనకు జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాశ్ ఆధ్వర్యంలో శనివారం 300 మంది తరలివెళ్లారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాశ్, బీసీ యువజన జిల్లా అధ్యక్షుడు సిరిశెట్టి రాజేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు గాజె రమేశ్‌లు మాట్లాడుతూ శనివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మహాగర్జనకు తరలి వచ్చినవారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగుల కనకయ్య గౌడ్, గాజె రమేశ్, వరప్రసాద్, అంజయ్య, సోనవేని సత్యం, నేదునూరి గంగరాజం, నల్ల మంజులత, సిరిశెట్టి రాజేష్, రాచమల్ల రాజు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

కరీంనగర్ రూరల్, డిసెంబరు 30: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు గ్రామీణ ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి కోరారు. శనివారం మండలంలోని తాహెర్ కొండాపూర్‌లో ఏర్పాటు చేసిన జెండాను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయాలని వచ్చే 2019 ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉరాడి శివారెడ్డి, నాయిని మల్లేశం, బాసవేణి మల్లేశం, కుమార్, ఎల్లాగౌడ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న కొత్త శ్రీనివాస్ రెడ్డి

వైద్య శిబిరానికి విశేష స్పందన

కరీంనగర్ రూరల్, డిసెంబరు 30: మండలంలోని బొమ్మకల్ కృష్ణనగర్ కాలనీలో మ్యాక్స్‌క్యూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామస్థులు సుమారు 200 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేసుకోగా వారికి ఉచితంగా మందులను అందించారు. మ్యాక్స్‌క్యూర్ ఆసుపత్రి ఇన్‌చార్జి కిరణ్ మాట్లాడుతూ ఆసుపత్రిలో గుండె వ్యాధి పరీక్ష కేవలం 999 రూపాయలకు చేస్తున్నామని పలు రోగాలకు ప్రత్యేక ప్యాకేజీలతో శస్త్ర చికిత్సలు చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలితా శ్రీనివాస్, కుమార్, మోహన్, అశోక్, రాజు, శ్రీధర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



బొమ్మకల్‌లో వైద్య పరీక్ష చేస్తున్న సిబ్బంది




పేరు	కిలో ధర. రూ.
టమాటలు	10.00
బెండకాయలు	40.00
పచ్చిమిర్చి	35.00
బీరకాయలు	60.00
కాకరకాయలు	45.00
ఉల్లిగడ్డ(తెల్లది)	40.00
క్యాబేజీ	40.00
వంకాయలు	30.00
బీన్స్	50.00
దొండకాయలు	40.00
గోరుచిక్కుడు	50.00
కూర అలసంద	30.00
చిక్కుడు కాయలు	55.00
కాలిఫ్లవర్	50.00
క్యారెట్	55.00
గంగవాయిలికూర	20.00
పుల్లకంద	40.00
చామగడ్డ	45.00
పాలకూర	30.00
కొత్తిమీర	40.00
ములగ కాయ	110.00
బీట్‌రూట్	50.00
వెల్లులి	60.00
మటన్ (పొట్టేలు)	500.00

పప్పులు

శనగ పప్పు	60.00
కందిపపప్పు	62.00
పెసరపప్పు	65.00
మినప పప్పు	73.00
గోధుమ పిండి	26.00
గోధుమ రవ్వ	30.00
అటుకులు	38.00
శనగ పిండి	80.00
చింతపండు	135.00
ఎల్లిగడ్డలు	60.00
అల్లం	55.00
చక్కెర	36.00

బియ్యం ధరలు (క్వింటాలుకు రూ.)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	3800	3600
హెచ్‌ఎంటి	4400	3400
స్వర్ణమసూరి	2800	2400
జైశ్రీరాం	4800	3900


-గణేష్‌నగర్

బులియన్



బంగారం
(24క్యారెట్లు) : 30,630
(22క్యారెట్లు) : 28,060
వెండి(కిలో) : 40,000
-గణేష్‌నగర్

దళితుల సమస్యల పరిష్కారానికి కృషి

చొప్పదండి, డిసెంబరు 30: దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎస్ఐ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని వెదురుగట్టులో సివిల్ రైట్స్ డేను నిర్వహించారు. దళితులు ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అన్వర్‌హుస్సేన్, ఎంఈవో రాజస్వామి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, దళితులు పాల్గొన్నారు.

2017లో అంతా ప్రశాంతమే..

● రైతులకు కలిసిరాని ఖరీఫ్ ● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా మండలవాసి



ప్రమాణ స్వీకారం చేస్తున్న రవీందర్ రెడ్డి(ఫైల్)



చొప్పదండి, డిసెంబరు 29: 2017లో చొప్పదండి మండలం అంతా ప్రశాంతంగానే సాగింది. చిన్న చిన్న సంఘటనలు మినహా పెద్దగా ఎలాంటివి చోటు చేసుకోలేదు. మండలంలోని మంగళపల్లి గ్రామానికి ఎందిన టీఆర్ఎస్ నాయకుడు ఏనుగు రవీందర్ రెడ్డికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి లభించింది. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా గడ్డం సుమలత నియమితులయ్యారు. నేరాలు, ప్రమాదాలకు సంబంధించి పెద్ద సంఘటనలు చోటు చేసుకోపోగా, ఆర్నకొండ శివారులో గుర్తు తెలియని వ్యక్తిని దారుణంగా హత్య చేసి తలను తీసుకెళ్లిన సంఘటన సంచలనం సృష్టించింది. వ్యవసాయం విషయానికి వస్తే రబీలో కాకతీయ కాలువ నీటి వ్యవసాయం ఊపందుకోగా ధాన్యం దిగుబడిలో బాగా పెరిగాయి. తర్వాత జూన్ నెలలో రైతులు ఖరీఫ్‌ను ప్రారంభించగా అంతా చేదు అనుభవమే ఎదురైంది. పత్తి పంట అ కాల వర్షాలకు దెబ్బతినగా సగానికి పైగా దిగుబడి తగ్గిపోయింది. అదే సమయంలో సన్నరకపు, దొడ్డ రకపు వరికి దోమపోటు సోకడంతో పంట నష్టం భారీగా జరిగింది. మండలంలో గత ఏడాది ఖరీఫ్‌తో పోల్చుకుంటే 62 వేల క్విం టాళ్ల ధాన్యం దిగుబడి ఈ ఖరీఫ్‌లో రైతులు నష్టపోయారు. దాదాపు 10 కోట్ల విలువగల ధాన్యం నష్టపోగా, అంతే మేరకు పత్తి పంటను కూడా రైతులు కోల్పోయారు. మండలానికి కొన్ని కొత్త రోడ్లు మంజూరు కాగా, పనులు పురోగతిలో ఉన్నాయి. శివకేశవ ఆలయానికి ఈ ఏడాది భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగింది. చొప్పదండిలో బస్‌స్టేషన్ అభి వృద్ధికి 25 లక్షల రూపాయలు మంజూరు కాగా పనులు పరోగతిలో ఉన్నాయి. గణేశ్ నిమజ్జనం, బతుకమ్మ వేడుకలు ప్రశాంతంగా ముగియగా, ఎన్నడులేనివిధంగా ఈసారి గణేశ్ నిమజ్జనం కోసం కాకతీయ కాలువలో ఏర్పాట్లు చేశారు. నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి దరఖాస్తుల సంఖ్య గత ఏడాదికన్నా రెండు వేలు అధికంగా రావడమే కాకుండా దక్షిణ భారతదేశంలోనే అత్యధికంగా దరఖాస్తులను స్వీకరించి రికార్డు సాధించింది. రుక్మాపూర్‌లో దాదాపు 13 కోట్లతో సాంఘిక సంక్షేమ గురుకులాన్ని కొత్తగా నిర్మించారు. అదేవిధంగా గురుకులంలో గత అక్టోబర్ 29న రాష్ట్రస్థాయి గురుకుల క్రీడా పోటీలు జరిగాయి. 2017 ప్రశాంతంగా ముగుస్తుండగా 2018లో ఇదే విధంగా ప్రశాంతంగా కొనసాగాలని ప్రజలు భావిస్తున్నారు.



రుక్మాపూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల భవనం

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

చొప్పదండి, డిసెంబరు 30: మండలంలోని కొలిమికుంట అంబేద్కర్ సంఘ భవనానికి ఎమ్మెల్యే శోభ 5 లక్షల రూపాయల సీడీపీ నిధులను మంజూరు చేశారు. సర్పంచ్ నెరుమట్ల మల్లేశం ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం నాయకులు ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

రుక్మాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ఏర్పాటు

చొప్పదండి, డిసెంబరు 30: మండలంలోని రుక్మాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కార్యవర్గన్ని శనివారం మండల అధ్యక్షుడు పద్మాకర్ రెడ్డి ప్రకటించారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా మాచర్ల జయంత్‌రావు, ఉపాధ్యక్షుడు బోదాసు మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా పత్తిపాక నరేశ్, కార్యదర్శి ముద్దసాని రాజేందర్, అదేవిధంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కుమ్మరి అంజయ్య, ఉపాధ్యక్షుడు వెల్మశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శి కుమ్మరి అనిల్‌కుమార్, కార్యదర్శి ముద్దసాని అనిల్‌తో కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎంపీటీసీ ముద్దసాని రంగన్న, వార్డు సభ్యుడు పిరిశెట్టి కొంరయ్య సమక్షంలో కార్యవర్గాన్ని ప్రకటించారు.

ఒద్యారంలో సివిల్ రైట్స్ డే

గంగాధర, డిసెంబరు 30 : గంగాధర మండలం ఒద్యారం గ్రామంలో శనివారం సివిల్ రైట్స్ డేను నిర్వహించారు. గ్రామంలో అంటరానితనం, హోటళ్లలో రెండు గ్లాసుల విధానం, కుల వివక్షకు తావు లేకుండా గ్రామస్థులు కలిసి ఉండాలని సివిల్ రైట్స్ డేలో పాల్గొన్న ఆర్ఐ సత్యనారాయణ సూచించారు. ఈ సివిల్ రైట్స్ డేలో సర్పంచ్ కూనబోయిన అమ్మాయి, వార్డు సభ్యులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రెవెల్లిలో గ్రామజ్యోతి కమిటీ సమావేశం

చొప్పదండి, డిసెంబరు 30: మండలంలోని రెవెల్లి గ్రామంలో గ్రామజ్యోతి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వ్యక్తిగత మరుగుదొడ్ల ఉపయోగం, పౌష్ఠికాహారం, నగదు రహిత లావాదేవీలు, మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్తూరి శంకర్, కో-ఆర్డినేటర్ మంచాల మోహన్, సభ్యులు పాల్గొన్నారు.

కిసాన్ క్రెడిట్ కార్డులను వినియోగించుకోవాలి

గంగాధర, డిసెంబరు 30 : రైతులకు అందించిన క్రెడిట్ కార్డులను అన్ని రకాల లావాదేవీలకు సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర సహకార బ్యాంక్ ఎఫ్ఎల్‌సీ అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. రైతుల సౌలభ్యం కోసం సింగిల్ విండో కార్యాలయంలో మైక్రో ఏటీఎంను అందుబాటులో పెట్టామని, దీన్ని రైతులు కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా వినియోగించుకోవచ్చని అన్నారు. సదస్సులో గంగాధర సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సునీత, సీఈవో రమేశ్, ఉపసర్పంచ్ ఐలయ్య, రైతులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

గంగాధర, డిసెంబరు 30 : తెలంగాణ రాష్ట్రం రాగానే ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించిన ప్రభుత్వ పాలకులు మాటలతో నిరుద్యోగులను మభ్యపెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు నాగి శేఖ ర్ విమర్శించారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యం శంకర్, ఉపాధ్యక్షుడు బొడ్డు మహేశ్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు గుండెల్లి మల్లేశ్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల లింగారెడ్డి, నరేశ్, అరుణ్, ప్రశాంత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

చొప్పదండి, డిసెంబర్ 30: చొప్పదండిలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ దిష్టిబొమ్మను దహనం చేశారు. స్కూల్ ఫీజుల పెంపును ప్రతిపాదిస్తూ తిరుపతిరావు కమిటీ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి కొమ్ముకాసే విధంగా ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు తాడూరి శివకృష్ణ, ఎండీ రహీం, బొడిగె సాయికృష్ణ, సాయి గణేశ్, గంగు సంపత్, దాసరి సంతోష్, అజయ్, రాజు, సాయి, శ్రావణ్, ప్రశాంత్, అన్వేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు వైపుల భూములు సేకరించాలి

● కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ వెలిచాల తిర్మల్‌రావు

గంగాధర, డిసెంబర్ 30 : జగిత్యాల జిల్లా నుంచి వరంగల్ వరకు కొత్తగా నిర్మించనున్న నేషనల్ హైవే నిర్మాణానికి అవసరమైన భూమిని రెండు వైపుల సేకరించాలని కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ వెలిచాల తిర్మల్‌రావు డిమాండ్ చేశారు. గంగాధర మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగా నిర్మించనున్న ఈ నేషనల్ హైవే రోడ్డు నిర్మాణానికి అధికారులు భూములను ఒక వైపే సేకరించడం వల్ల రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. విలేకర్ల సమావేశంలో ఎంపీటీసీ నందయ్య, మాజీ సర్పంచ్ కొండయ్య, నాయకులు తుమికి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

భూ శుద్ధీకరణ జాబితాలు చూసుకోవాలి

గంగాధర, డిసెంబరు 30 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామ గ్రామాన చేపట్టిన భూ రికార్డుల శుద్ధీకరణను పూర్తి చేసి గ్రామాల్లో ప్రదర్శనకు పెట్టిన జాబితాలను రైతులు విధిగా చూసుకోవాలని తహసీల్దార్ గాలిపెల్లి సరిత పిలుపు నిచ్చారు. మండలంలోని గంగాధర, కొండన్నపల్లిలో భూ శుద్ధీకరణ రికార్డుల ప్రతులను జీపీల వద్ద పదర్శించారు. గంగాధర మండలం కొండన్నపల్లి, ఆచంపల్లి, గర్శకుర్తితోపాటు పలు గ్రామాల్లో రెవెన్యూ యంత్రాంగం రూపొందించిన భూ శుద్ధీకరణ రికార్డుల్లో సర్వే నంబర్ల వారిగా భూములు, రైతుల వివరాలు పొందుపరచడం జరిగిందన్నారు. రైతులు తమ తమ గ్రామాల్లో జీపీల వద్ద ప్రదర్శించిన జాబితాలు చూసుకుని ఏవేని తప్పులు దొర్లితే వీఆర్వోలకుగాని, తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు అందించి సవరించుకోవచ్చని సూచించారు. సర్పంచ్ అంజలి, సర్పంచ్ వైద రామానుజం, పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని పలు గ్రామాల్లో చివరి భూ శుద్ధీకరణ కార్యక్రమాలను నిర్వహిం చారు .తిర్మలాపూర్, రు ద్రారం, వెదిర ,వెలిచాల గ్రామా ల్లో సభలను నిర్వహించిన భూ ములకు సంబందించిన వివరాలను ప్రదర్శించారు. తహసీల్దార్ ముబీన్ అహ్మద్, సర్పంచ్ సత్యరాజ్‌వర్మ, ఏవో యాస్మీన్, ఎంఈవో వేణుకుమార్, పాల్గొన్నారు

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

రామడుగు, డిసెంబర్ 30: విద్యార్థులు చదువుతో పాటు మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలని జడ్పీటీసీ వీర్ల కవిత, ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డిలు అన్నారు. వెలిచాలలో సరస్వతి హైస్కూల్‌లో కరాటేలో రాణించిన విద్యార్థులకు బెల్ట్‌ల ప్రధానం చేశారు. విద్యార్థులు వార్మ్అఫ్, కటాస్, స్పైరింగ్, పిరమిడ్, స్లిక్ కటాస్, తల్వార్, కిక్ బాక్సింగ్ ఆకట్టుకున్నాయి. ప్యాక్స్ చైర్మెన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ వీర్ల నర్సింగరావు, ఎంపీటీసీ బండపల్లి యాదగిరి, కరస్పాండెంట్ ఉప్పు శ్రీనివాస్, సత్యం మాజీ సర్పంచులు కాడె శంకర్, వీర్ల రవీందర్‌రావు ఇన్‌స్ట్రక్టర్లు శ్రీనివాస్, లక్ష్మన్, పాల్గొన్నారు.



బెల్టుల ప్రధానం చేస్తున్న జడ్పీటీసీ, ఎంపీపీ

అభివృద్ధి పనులకు భూమిపూజ

చొప్పదండి, డిసెంబరు 30: చొప్పదండి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 15వ వార్డులో 5 లక్షలతో నిర్మించే డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు నూనె చందు, బుచ్చిలింగం, గండి జీవన్, శంకర్, అం జన్న, పాల్గొన్నారు.

సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలు సిద్ధం

గంగాధర, డిసెంబరు 30 : మండలంలోని చిన్న, సన్నకారు రైతులకు సబ్సిడీపై అందించడానికి మొక్కజొన్న విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కోట శ్వేత చెప్పారు. 5 కిలోల బస్తా ఒక్కంటికి రూ. 225 చెల్లించి పొందవచ్చన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేయడానికి విధిగా ఆధార్ కార్డులు, పట్టాదారు పాస్ పుస్తకాలు తేవాలని సూచించారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

చొప్పదండి, డిసెంబర్ 30: యువత కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని నెహ్రూ యువకేంద్రం ప్రోగ్రాం ఇన్‌చార్జి రవీందర్ అన్నారు. శనివారం చొప్పదండిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కంప్యూటర్ పరిజ్ఞానంతో ఉపాధి అవకాశాలు అధికంగా ఉంటాయని నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో 3 నెలల ఉచిత శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బందారపు అజయ్, సత్తినేని శ్రీనివాస్, ఆరెల్లి సాయికృష్ణ, పంజాల మల్లేశ్, మారం యువరాజ్, విక్రమ్‌లు పాల్గొన్నారు.

వెయ్యి మొక్కలు నాటిన గౌడ కులస్థులు

రామడుగు, డిసెంబర్ 30: మండల కేంద్రంలోని ఈత వనంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటారు. కార్యక్రమంలో అనుపురం తిరుపతి గౌడ్‌క్ష, పూరెల్ల శ్రీకాంత్ గౌడ్, పూరెల్ల మనోజ్. రవి, రాజేశం, లచ్చయ్య, మహేష్ పాల్గొన్నారు.

బాధితకుటుంబానికి పరామర్శ

రామడుగు, డిసెంబర్ 30: రామడుగు మండలం వెదిరలో అనారోగ్యంలో మృతిచెందిన కంకనాల గంగమ్మ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు ,మాజీ విప్ ఆరెపల్లి మోహన్ పరామర్శించారు.

స్వాతంత్ర్యానంతరం విద్యా కమిషన్లు

టిఆర్‌టి - 2017
పర్స్‌పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్



తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

విశ్వవిద్యాలయాల కమిషన్

స్వాతంత్ర్యానంతరం విశ్వవిద్యాలయ విద్యపై సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన 1948లో ఈ కమిషన్‌ను నియమించారు. ఇది 1949లో నివేదిక సమర్పించింది. అందులోని సిఫారసులు...

- విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులను మూడు రకాలుగా వర్గీకరించాలి. అవి 1) ప్రొఫెసర్, 2) రీడర్, 3) లెక్చరర్. ప్రతిభ ఆధారంగా ప్రమోషన్లు ఉండాలి. విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల పని పరిస్థితులను మెరుగుపరచాలి.
- విశ్వవిద్యాలయ స్థాయిలో విద్యా ప్రమాణాలు కాపాడటానికి మాధ్యమిక విద్యా దశలో విద్యా ప్రమాణాలను పెంచాలి.
- మొదటి డిగ్రీ కోర్సు కాలపరిమితిని రెండు సంవత్సరాల వరకు పొడిగించాలి
- ఎం.ఎ., ఎంఎస్‌సి, పిహెచ్‌డి కోర్సుల్లో విద్యార్థులను అఖిల భారత ప్రాతిపదికన చేర్చుకోవాలి.
- విద్యార్థుల నైతిక స్థాయిని పెంపొందించడానికి ఉన్నత విద్యా పాఠ్యప్రణాళికలో అన్ని మతాలకు సంబంధించిన నైతిక బోధనలను చేర్చాలి.
- విశ్వవిద్యాలయ దశలో ప్రాంతీయ భాషలను బోధన భాషలుగా ప్రవేశపెట్టాలి.
- పరీక్ష విధానం మారాలి. వ్యాసరూప పరీక్షలను ఆబ్జెక్టివ్ పరీక్షలతో సమన్వయం చేయాలి.
- స్త్రీ విద్యను అభివృద్ధి చేయడానికి మరిన్ని మహిళా కళాశాలలను స్థాపించాలి
- విశ్వవిద్యాలయ విద్య ఉమ్మడి జాబితాలో ఉండాలి. ఉన్నత విద్యను సమన్వయ పరచి వాటి ఆర్థిక కార్యక్రమాలను నిర్వహించడానికి యుజిసిని నియమించాలి.
- గ్రామీణాభివృద్ధి కోసం గ్రామీణ విశ్వవిద్యాలయాలను స్థాపించాలి



ఉన్నత విద్యాలక్ష్యాలు:

- రాధాకృష్ణ కమిషన్ విశ్వవిద్యాలయ విద్యా లక్ష్యాలు ఈ విధంగా ఉండాలని సూచించింది.
- రాజకీయం, పరిపాలన, వాణిజ్యం, వ్యాపారం, వ్యవసాయం, పరిశ్రమలు మొదలైన రంగాలకు కావలసిన నాయకత్వాన్ని తయారు చేయడం.
- మన నాగరికతను, సంస్కృతిని కాపాడటం, అభివృద్ధి చేయడం
- నైతిక విలువలను పెంపొందించడం
- విద్యార్థులకు పౌరసత్వ శిక్షణ ఇవ్వడం
- నూతన భావాలను కనుగొనడం
- విద్యార్థులను మానసికంగా, శారీరకంగా అభివృద్ధి చేయడం
- విద్యార్థుల్లో అంతర్జాతీయతత్వాన్ని పెంపొందించడం

మాధ్యమిక విద్యా కమిషన్
(Secondary Education Commission-1953)

1953లో భారత ప్రభుత్వం మాధ్యమిక విద్యాసంస్థలను సంస్కరించడానికి తగిన సూచనలిచ్చేందుకు అప్పటి మద్రాసు యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌గా ఉన్న డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ అధ్యక్షతన ఒక కమిషన్ CABE నియమించింది. ఈ కమిషన్ మాధ్యమిక విద్యా లక్ష్యాలు, వాటిని సంస్కరించడానికి తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై సిఫారసులు చేసింది. అవి

1. పౌరసత్వ శిక్షణ
2. మూర్తిమత్వ అభివృద్ధి
3. నాయకత్వ శిక్షణ
4. వృత్తి సామర్థ్యాన్ని మెరుగుపర్చడం

- ప్రాథమిక విద్య అనంతరం మాధ్యమిక విద్య ఏడు సంవత్సరాలు ఉండాలి. ఈ ఏడు సంవత్సరాలను రెండు దశలుగా విభజించాలి. మొదటి మూడు సంవత్సరాలు మాధ్యమిక దశ(Middle Secondary Stage) గాను, తరవాత నాలుగు సంవత్సరాలు మాధ్యమికోన్నత దశ(Higher Secondary Stage) గాను పరిగణించాలి
- విద్యా స్వరూపం 5+3+4+3గా ఉండాలి.
- ఇంటర్మీడియెట్ కోర్సు రద్దు పరచి జూనియర్ ఇంటర్‌ను హయ్యర్ సెకండరీ దశకు కలిపి నాలుగు సంవత్సరాల హైయ్యర్ సెకండరీని ప్రవేశపెట్టాలి. సీనియర్ ఇంటర్‌ను డిగ్రీ కోర్సులో కలిపి మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టాలి.
- హయ్యర్ సెకండరీ దశలో బహుళార్థక పాఠశాలలను స్థాపించాలి. ఈ పాఠశాలల్లో విద్యార్థుల అభిరుచులకు, సామర్థ్యాలకు అనుగుణంగా వైవిధ్యంగల కోర్సులను ప్రవేశపెట్టాలి
- గురుకుల పాఠశాలలను స్థాపించాలి. సాంకేతిక పాఠశాలలను పారిశ్రామిక కేంద్రాల వద్ద స్థాపించాలి. వీటిని ప్రత్యేకంగా గాని, బహుళార్థక సాధక పాఠశాలల్లో భాగంగా గాని ప్రారంభించాలి. పరిశ్రమల సహాయంతో వీటిని నిర్వహించాలి.
  పరిశ్రమలపై సాంకేతిక విద్యా పన్నును విధించి ఆ విధంగా వచ్చిన డబ్బును సాంకేతిక విద్యాభివృద్ధికి ఉపయోగించాలి.
- విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా వృత్తిపరమైన కోర్సులను ఎన్నుకోవడానికి సలహా, మార్గదర్శక కేంద్రాలను ఏర్పాటు చేయాలి.
- స్వయంపోషకంగా పబ్లిక్ పాఠశాలలు కొనసాగించాలి
- మాధ్యమిక విద్య దశలో మాతృభాష బోధన భాషగా ఉండాలి
- పాఠ్యప్రణాళిక వాస్తవ జీవితానికి ఉపయోగపడే విధంగా రూపొందించాలి.
- బోధన విధానంలో క్రియా పద్ధతిని, ప్రాజెక్ట్ పద్ధతిని ప్రవేశపెట్టాలి
- విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందించడానికి క్రీడలు, స్కౌటింగ్, ఎన్‌సిసి వంటి సహపాఠ్య కార్యక్రమాలను నిర్వహించాలి.
- పరీక్షా విధానాన్ని సంస్కరించాలి. ఆబ్జెక్టివ్ ప్రశ్నలను ప్రవేశపెట్టి పరీక్షా విధానంలో ఉన్న ఆత్మాశ్రయతను తగ్గించాలి.
- డిగ్రీస్థాయిలో ఉపాధ్యాయ విద్యలో శిక్షణ పొందిన వారినే మాధ్యమిక స్థాయిలో ఉపాధ్యాయులుగా నియమించాలి. వారికి జీవిత బీమా పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలను కల్పించాలి. శక్తి సామర్థ్యాలు గల ఉపాధ్యాయులను 60 ఏళ్ల వరకు పదవిలో కొనసాగించాలి.
- దేశవ్యాప్తంగా మాధ్యమిక విద్యా కార్యక్రమాలను సమన్వయం చేయడానికి, కేంద్రీయ మాధ్యమిక విద్యా పరిషత్‌ను స్థాపించాలి.
- నాణ్యమైన పాఠ్య పుస్తకాలను ప్రచురించడానికి టెక్స్ట్ బుక్ కమిటీలను నియమించాలి.
- సెకండరీ స్కూల్ స్థాయిలో ఒకే పబ్లిక్ పరీక్ష ఉండాలి
- కో ఎడ్యుకేషన్ పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి అవసరమైనచోట ప్రత్యేక బాలికల పాఠశాలలను స్థాపించాలి.

ఫలితాలు:

1. బహుళార్థక ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు
2. 1953లో కేంద్ర మూల్యాంకన సంస్థను ఏర్పాటు చేశారు
3. అఖిల భారత మాధ్యమిక పరిషత్తు ఏర్పాటు

కొఠారి కమిషన్ (1964-66)

స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగంలో పొందుపరచిన విలువలకు అనుగుణంగా, సంపూర్ణ విద్యా విధానం కోసం సమగ్రమైన నివేదిక సమర్పించాలని ఆనాటి యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ చైర్మన్ డాక్టర్ దౌలత్ సింగ్ కొఠారీ అధ్యక్షన భారతీయ విద్యా కమిషన్‌ను 1964 జూలై 14న కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ కమిషన్ తన పనిని 1964 అక్టోబరు 2 నుంచి ప్రారంభించి 1966 జూన్ 29న 'విద్యా - జాతీయ అభివృద్ధి లేదా వికాసం' అనే పేరుతో ఆనాటి కేంద్ర విద్యా మంత్రి ఎం.సి. చాగ్లాకు తన నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మొదటి వాక్యం 'దేశ భవిష్యత్ తరగతి గదిలో నిర్మితమవుతుంది' అని పేర్కొని, విద్య మార్పునకు సాధనం అని, ఇది దేశ ప్రజల జీవన అవసరాలకు, ఆశయాలకు సంబంధించి ఉండాలని నివేదికలో ప్రస్తావించారు.

కొఠారి కమిషన్ సిఫారసులు:

జాతీయ విద్యా లక్ష్యం కింది విధంగా ఉండాలి

1. విద్య ఉత్పాదకతను పెంచాలి
2. జాతీయ, సామాజిక సమగ్రతను సాధించాలి
3. ఆధునికీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి
4. ప్రజాస్వామ్యాన్ని పటిష్ట పరచాలి
5. సామాజిక, నైతిక విలువలను పెంపొందించాలి

- విద్యా స్వరూపం 10+2+3గా ఉండాలి
- సామాన్య పాఠశాలను ఏర్పాటు చేయాలి
- అన్ని విద్యా దశల్లో సాధారణ విద్య అంతర్భాగంగా పని అనుభవాన్ని ప్రవేశపెట్టాలి
- అన్ని విద్యా దశల్లో సామాజిక, జాతీయ సేవ అంతర్భాగంగా ఉండాలి.
- మాధ్యమిక విద్యను వృత్తిపరం చేయాలి
- అన్ని విద్యా దశల్లోనూ మాతృభాష బోధన భాషగా ఉండాలి
- పాఠశాల దశనుంచే ఇంగ్లీష్ అధ్యయనాన్ని ప్రోత్సహించాలి. ఉన్నత విద్యా దశలో అనుసంధాన భాషగా ఇంగ్లీష్ ఉండాలి.
- కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలల్లో నైతిక, సామాజిక, ఆధ్యాత్మిక విద్యను ప్రవేశపెట్టడంలో చొరవ తీసుకోవాలి.
- మాధ్యమిక పాఠశాలలు రెండు రకాలుగా ఉండాలి
- విద్య స్వతంత్ర ప్రతిపత్తిగల వైజ్ఞానిక శాఖగా గుర్తింపు పొందాలి
- ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఉద్దేశించిన ఉపాధ్యాయ శిక్షణకాలం రెండు సంవత్సరాలు, మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఉద్దేశించిన ఉపాధ్యాయ శిక్షణకాలం ఒక సంవత్సరం ఉండాలి.
- పది సంవత్సరాల పాఠశాల విద్యలో భాగంగా సైన్స్, మేథ్స్ తప్పనిసరి సబ్జెక్టులుగా బోధించాలి
- పరీక్ష పత్రాలను శాస్త్రీయంగా తయారు చేసి బాహ్య పరీక్ష విధానాన్ని మెరుగుపరచాలి
- విద్యార్థి వికాసం అన్ని అంశాలను మూల్యాంకనం చేసేలా అంతర్మూల్యాంకనం సమగ్రంగా ఉండేలా చూడాలి
- అంతర్జాతీయ ప్రమాణాలను సాధించడానికి ప్రముఖ విశ్వవిద్యాలయాలను, అభ్యుదయ అధ్యయన కేంద్రాలను స్థాపించాలి.
- వ్యవసాయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి
- వయోజన విద్యను అమలు చేయడంలో సాముహిక ఎంపిక విధానాన్ని అనుసరించాలి
- వికలాంగులైన, వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్య విషయంలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి
- విద్యా విస్తరణను యోచించేటప్పుడు మానవశక్తి అవసరాలు గమనంలో ఉంచుకోవాలి
- విద్యార్థులను సరైన దారిలో పెట్టడానికి మార్గదర్శక, మంత్రణల సేవలను విద్యలో అంతర్భాగంగా ప్రవేశపెట్టాలి
- ఉపాధ్యాయుల ఆర్థిక, సాంఘిక, వృత్తిపరమైన అంతస్థును పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలి
- పాఠ్యప్రణాళిక, బోధన పద్ధతులు, మూల్యాంకన విధానాలను మెరుగుపరచాలి.

ప్రాముఖ్యత: కొఠారి కమిషన్ భారతీయ విద్యా విధానాన్ని మెరుగుపరచడానికి ముఖ్యమైన, విలువైన సిఫారసులను చేసింది. భారత ప్రభుత్వం అనేక సిఫారసులను ఆమోదించి అమలు చేసింది. కొన్ని రాష్ట్రాలు కమిషన్ సిఫారసులను అనుసరించి జీతభత్యాలను పెంచాయి. 1968లో ఈ కమిషన్ సిఫారసులను అనుసరించే మొదటి జాతీయ విద్యావిధానం ఏర్పడింది.

జాతీయ విద్యా విధానం (1968)

ముఖ్యాంశాలు:

- 6-14 సంవత్సరాల పిల్లలకి నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యను అమలు చేయడానికి గట్టి చర్యలు చేపట్టాలి.
- విద్యకు ఆటంకంగా మారిన వృథా, స్థబ్దతలను తగ్గించాలి
- ఉపాధ్యాయ అర్హతలను బట్టి వారి వేతనాలు ఉండాలి
- ఇన్ సర్వీస్ ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి
- మాతృభాషలోనే బోధించాలి
- సెకండరీ స్థాయిలో త్రిభాషా సూత్రాన్ని పాటించాలి
- ఆంగ్లం, ఇతర అంతర్జాతీయ భాషల అధ్యయనానికి ప్రాధా న్యం ఇవ్వాలి.
- విద్యలో ప్రాంతీయ అసమానతలు తగ్గించాలి
- అన్ని సాధారణ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచాలి
- విద్యలో పని అనుభవం, జాతీయ సేవ అంతర్భాగంగా ఉండాలి
- జాతీయ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి విజ్ఞాన శాస్త్రం, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి
- ప్రతి రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి
- మూల్యాంకనం నిరంతర ప్రక్రియగా ఉండాలి
- శారీరక అభివృద్ధి కోసం క్రీడలను అభివృద్ధి చేయాలి
- విద్యాస్వరూపం 10+2+3గా ఉండాలి
- జాతీయ ఆదాయంలో విద్యకు 6 శాతం నిధులు కేటాయించాలి

కరెంట్ టాపిక్

ఉత్తర కొరియా–ఆంక్షలు

ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించడంతో ఉత్తర కొరియాపై ఐక్యరాజ్యసమితి కఠిన ఆంక్షల్ని విధించింది. ఈమేరకు సమితి తీర్మానం కూడా చేసింది. మొదటిసారిగా భద్రతా మండలిలోని 15 సభ్య దేశాలు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఉత్తర కొరియాకు ప్రధాన వ్యాపార భాగస్వాములుగా ఉన్న రష్యా, చైనా సైతం ఆంక్షల తీర్మానానికి మద్దతుగా ఓటు వేయడం విశేషం.

ఐరాస విధించిన తాజా ఆంక్షలు

1. ఉత్తర కొరియాకు ఎగుమతయ్యే 89 శాతం శుద్ధిచేసిన పెట్రోల్ పై నిషేధం విధించారు.
2. ఆ దేశానికి చమురును తీసుకెళ్లే నావలపై మరింత నిఘాను పెంచనున్నారు.
3. విదేశాల్లో ఉన్న వేలాది మంది ఉత్తర కొరియా పౌరులను రెండేళ్లలోగా వారి స్వస్థలాలకు పంపేయనున్నారు.

అమెరికా ప్రతిపాదిత ఆంక్షలు

ఒకపక్క ఉత్తర కొరియా సమస్యను చర్చల ద్వారా పరిష్కరించాలని కోరుకుంటూనే మరోవైపు అమెరికా ఈ కింది ఆంక్షలను ప్రతిపాదించింది.

1. ఏటా పెట్రో బ్యారెల్స్ సరఫరాను 5 లక్షలకు, క్రూడ్ ఆయిల్ బ్యారెల్స్ సరఫరాను 40 లక్షలకు పరిమితం చేయాలి.
2. విదేశాల్లో పనిచేస్తున్న ఉత్తర కొరియా పౌరులందర్నీ ఏడాదిలోగా స్వదేశానికి తిరిగి పంపించాలి. దీనివల్ల ఆ దేశానికి వచ్చే విదేశీ మారక ద్రవ్యాన్ని నియంత్రించాలన్నది అగ్రరాజ్యం ఉద్దేశం.
3. ఉత్తర కొరియాకు చెందిన యంత్రాలు, ఎలక్ట్రిక్ వస్తువుల ఎగుమతులపై కూడా నిషేధం విధించాలి.

అమెరికాకు భయం ఎందుకు?

గతంలో ఉత్తర కొరియా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణుల్ని చాలాసార్లు పరీక్షించింది. అయితే నవంబరులో ప్యాంగ్యాంగ్ ప్రయోగించిన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి గతంతో పోల్చితే సాంకేతికపరంగా చాలా అధునాతమైనదని అమెరికా ధ్రువీకరించింది. ఉత్తర అమెరికాలోని ఏ ప్రాంతాన్నయినా లక్ష్యంగా చేసుకుని అణు వార్ హెడ్స్‌తో దాడిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నామంటూ ఉత్తర కొరియా ప్రకటించడం కూడా అగ్రరాజ్యం వెన్నులో వణుకు పుట్టించింది. నిజానికి ఉత్తర కొరియా గనక ఉన్మాదంతో అణుదాడులకు పాల్పడితే ఫలితం దారుణంగా ఉంటుందని భావించిన అమెరికా ఆ దేశంపై ఆంక్షల విషయంలో చొరవ తీసుకుంది. భద్రతామండలి సభ్యదేశాలు ఈ విషయంలో ఏకాభిప్రాయానికి రావడం ఇదే తొలిసారి. గతంలో వచ్చిన ప్రయత్నాలను ఉత్తర కొరియాకు మిత్రదేశాలైన చైనా, రష్యాలు వ్యతిరేకించాయి. ఈసారి ఆ దేశాలు కూడా మద్దతు తెలపడంతో ఉత్తర కొరియాపై ఆంక్షలకు మార్గం సుగమమైంది.

ఆంక్షల వెనక ఉద్దేశం

ఉత్తర కొరియాపై ఆంక్షలు విధించడం వెనక గల ప్రధాన ఉద్దేశాలు ఇలా ఉన్నాయి.

1. అణు కార్యక్రమాలను ఆ దేశం ఆపేలా ఒత్తిడి తీసుకురావడం.
2. నిరాయుధీకరణ చర్చల దిశగా ఉ.కొరియాను ఒప్పించడం.
3. చమురు నిల్వలు, ఆర్థిక రంగాల్లో కొరత సృష్టించడం ద్వారా అణ్వాయుధ కార్యక్రమాలను నియంత్రించడం.



గతంలో విధించిన ఆంక్షలు

1. అమెరికా దాదాపు దశాబ్ద కాలంగా ఉత్తర కొరియాపై ఆంక్షలు విధిస్తూనే ఉంది.
2. గతేడాది ఉత్తర కొరియా బొగ్గు ఎగుమతులను 60 శాతానికి తగ్గిస్తూ ఆంక్షలు విధించింది ఐక్యరాజ్యసమితి. ఇది ఉత్తర కొరియా -చైనా మధ్య బొగ్గు వ్యాపారంపై ప్రభావం చూపించింది. కాపర్, నికెల్, సిల్వర్, జింక్ ఎగుమతులపై కూడా ఆంక్షలు విధించింది.
3. మరోసారి ఈ ఏడాది ఆగస్టులో ఉత్తర కొరియా బొగ్గు, ఇతర ముడి ఖనిజాల ఎగుమతులపై ఐరాస నిషేధం విధించింది. దీంతో ఉత్తర కొరియాలో పెట్టుబడులు గణనీయంగా పడిపోయాయి. ఫలితంగా 100 కోట్ల డాలర్ల వరకూ ఆ దేశానికి నష్టం వాటిల్లింది.

ముఖ్యాంశాలు

1. అమెరికా, దక్షిణ కొరియా నిర్వహించిన సంయుక్త సైనిక విన్యాసాలకే కాదు పొరుగు దేశానికి అగ్రరాజ్యం ఇస్తున్న మద్దతు తనకు ఎప్పుడైనా ప్రమాదమేనని ఉత్తర కొరియా భావిస్తోంది. ఫలితంగా సైనిక పాటవాన్ని పెంపొందించేందుకు వీలుగా ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని ప్రయత్నిస్తోంది.
2. అమెరికా దాడుల నుంచి రక్షించుకునేందుకు దేశ జీడీపీలో 25 శాతం నిధుల్ని రక్షణ రంగానికే ఉత్తర కొరియా కేటాయిస్తోంది.
3. అమెరికా పెనుముప్పు నుంచి కాపాడే రక్షణ కవచంగా ఉత్తర కొరియాను చైనా భావిస్తోంది.
4. ఉత్తర కొరియాలో సుమారు కోటి 80 లక్షల మంది ఆకలిబాధలతో అలమటిస్తున్నట్టు ఐక్యరాజ్యసమితి అంచనా వేస్తోంది.

ఎవరు ఏమన్నారు?

1. తమ దేశాన్ని ఆర్థిక దిగ్బంధనం చేయడమంటే యుద్ధంతో సమానమే: ఉత్తర కొరియా
2. ఐక్యరాజ్యసమితి తాజా తీర్మానం కీలకమైన అడుగు: అమెరికా
3. ఉద్రిక్తతలను తగ్గించేందుకు కృషి చేయాలి: చైనా
4. రెండు దేశాలు అంగీకరిస్తే మధ్యవర్తిత్వం చేసేందుకు సిద్ధం: రష్యా

ముగింపు

పౌర అణుఒప్పందం విషయంలో ఐక్యరాజ్యసమితిలో సభ్యదేశాలు కొంత విజయం సాధించాయి. ఉత్తర కొరియా విషయంలోనూ పట్టువిడుపుల్ని ప్రదర్శించి ప్రపంచాన్ని, మరీ ముఖ్యంగా తూర్పు ఆసియాను అణ్వస్త్రరహితంగా చేయడంలో అందరూ కృషిచేయాలి.



బొబ్బిలి శ్రీధరరావు

స్వయం ఉపాధి

వేరుశనగ పిండి

ఆహార పదార్థాల తయారీలో వేరుశనగలకు ఉన్న ప్రాధాన్యం అందరికీ తెలిసిందే. వేరుశనగ నూనె, చిక్కి, ఉప్పు - మసాలా వేరుశనగలు, పులిహోర వంటి ఆహార పదార్థాల్లో వేయించిన వేరుశనగల వినియోగం సర్వసాధారణ విషయం. ఇటీవలికాలంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వేరుశనగ ఆధార అనేక నూతన ఉత్పత్తుల ఆవిష్కరణలు జరిగి, నిత్యజీవితంలో వాడకానికి దోహదపడుతున్నాయి. వేరుశనగ వెన్న, పాలు, పన్నీరు, పెరుగు, వేరుశనగ పిండి ఉత్పత్తులు బాగా ప్రాముఖ్యత సంతరించుకున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో 18.80 లక్షల హెక్టార్లలో వేరుశనగ సాగవుతూ 26.32 లక్షల టన్నుల వేరుశనగ కాయల దిగుబడి ప్రతి సంవత్సరం జరుగుతున్నది. తెలంగాణలో 1.52 లక్షల హెక్టార్లలో ఈ పంట సాగవుతూ 2.13 లక్షల టన్నుల కాయల దిగుబడి ప్రతి సంవత్సరం జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా నాలుగు రాయలసీమ జిల్లాల్లో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు వేరుశనగ సాగవుతుండగా, తెలంగాణలో వరంగల్, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సాగుచేస్తున్నారు.



వేరుశనగపిండి

వేరుశనగ నూనె వినియోగం గణనీయంగా తగ్గింది. దీంతో వేరుశనగ ఆధార నూతన ఉత్పత్తుల తయారీతో మాత్రమే రైతులకు గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉంటుంది. వివిధ ఆహార పదార్థాల తయారీలో గృహ, వాణిజ్య అవసరాలకు ప్రతిరోజూ వినియోగానికి అవకాశం ఉన్న ఉత్పత్తి వేరుశనగ పిండి.

వేరుశనగలో ఉండే నూనెను పూర్తిగా లేదా పాక్షికంగా తొలగించి వేరుశనగ పిండి తయారు చేస్తారు. ఇలా తయారు చేసిన పిండిలో కొవ్వు తక్కువగా ఉంటుంది. ప్రోటీన్ల శాతం అధికంగా ఉండి, ఆరోగ్యకర ఉత్పత్తిగా వివిధ ఆహార పదార్థాల తయారీలో మంచి వాసన, రుచి బలవర్థక పోషక విలువలను అందిస్తుంది.

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 300 కేజీలు

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

వినియోగం

బేకరీ ఉత్పత్తులు, సాస్‌లు, కెచ్‌అప్‌లు, వేరుశనగ టోఫీల తయారీ, బ్రేక్‌ఫాస్ట్ బార్లు & స్నాక్స్, స్వీట్స్, బలవర్థక ఆహార పదార్థాలు, పెంపుడు జంతువులకు ఆహారం, స్పోర్ట్స్ పర్సన్స్‌కు శక్తినిచ్చే ఆహారం, వేరుశనగ పేస్ట్ లేదా వెన్న తయారీ వంటి అనేక ఆహార పదార్థాల తయారీలో వేరుశనగ పిండిని ఉపయోగిస్తున్నారు. మాంసాహారం నుంచి లభించే ప్రోటీన్ల కన్నా వెజిటబుల్ ప్రోటీన్లకు గిరాకీ పెరుగుతుండటం కూడా వేరుశనగ పిండి వినియోగ వృద్ధికి తోడ్పడుతుంది.

తయారీ

వేరుశనగ గింజలను రోస్టర్ ద్వారా వేయించి పల్వరైజర్‌తో పూర్తి కొవ్వు ఉండే వేరుశనగ పిండిని తయారుచేయవచ్చు. లేదా మినీ ఆయిల్ మిల్లులో వేరుశనగల్లో ఉండే నూనె పూర్తిగా లేదా సగం అనగా 42-45% లేదా 20-32% తొలగించగా వచ్చిన మీల్‌ను రోస్టర్‌లో వేయించి తరవాత పల్వరైజర్‌తో పొడిగా చేసి, జల్లించి 500 గ్రా, 1000 గ్రాములు, 25 కేజీలు ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపుకోవాల్సి ఉంటుంది.

టార్గెట్ మార్కెట్

గృహ వినియోగదారులు, ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమలు, వేరుశనగ పిండిని చక్కెర లేదా బెల్లం పాకంలో వేసి, సువాసన ద్రవ్యాలు, ప్రిజర్వేటివ్స్ వేసి రుచికరమైన క్యాండిన్ & స్నాక్స్ తయారీ చేయవచ్చు.

యంత్ర పరికరాలు

నూనె మిల్లు, రోస్టర్, పల్వరైజర్, జల్లెడలు, తూనిక యంత్రాలు, ప్యాకింగ్ యంత్రాలు.

ముడి పదార్థాలు

నాణ్యమైన వేరుశనగ గింజలు, నూనె ప్యాకింగ్ డబ్బాలు, పొడి ప్యాకింగ్ మెటీరియల్స్.

నాణ్యమైన ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ ప్రారంభించాలని భావించే యువతీ యువకులకు ఈ పరిశ్రమ ఒక మంచి స్వయంఉపాధి అవకాశం.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

అడ్మిషన్స్



పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం

తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం దూరవిద్య ద్వారా వివిధ పీజీ, డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ(మేథ్స్, జువాలజీ).

అర్హత: సంబంధిత విభాగంలో బీఎస్సీ ఉత్తీర్ణత.

- ఎంఎ(ఇంగ్లీష్, తెలుగు, మ్యూజిక్ అండ్ ఉమెన్ స్టడీస్), ఎల్‌ఎల్‌ఎం(లా డిగ్రీ ఉండాలి).

అర్హత: ఏదైనా డిగ్రీ. ఎంఎ మ్యూజిక్‌లో చేరాలంటే బిఎ మ్యూజిక్ చేసి ఉండాలి.

పీజీ డిప్లొమా కోర్సులు: ఫ్యామిలీ అండ్ హెల్త్ కౌన్సెలింగ్, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్, పబ్లిక్ రిలేషన్స్, అప్లికేషన్ సాఫ్ట్‌వేర్.

అర్హత: ఏదైనా డిగ్రీ.

డిప్లొమా కోర్సులు: మ్యూజిక్

అర్హత: పదో తరగతితో పాటు మ్యూజిక్‌లో ప్రాథమిక పరిజ్ఞానం ఉండాలి.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 మార్చి 31

చిరునామా: Director, Directorate of Distance Education, Sri Padmavati Mahila Visvavidyalayam, Tirupati - 517502.

వెబ్‌సైట్: http://www.spmvv.ac.in/

జాదవ్‌పూర్ యూనివర్సిటీ

కోల్‌కతాలోని జాదవ్‌పూర్ యూనివర్సిటీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- డిప్లొమా - ఇండస్ట్రియల్ సేఫ్టీ అండ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్

కోర్సు వ్యవధి: 3 సెమిస్టర్లు

అర్హత: బిఎస్సీ(ఎంపిసి) లేదా బిఇ/బిటెక్/బిఆర్క్/బి ఫార్మసీ

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 19

రాత పరీక్ష: 2018 జనవరి 31

చిరునామా: The Director,
School of Environmental Studies,
Jadavpur University,
Kolkata - 700 032.

వెబ్‌సైట్: http://www.jaduniv.edu.in/

స్వచ్ఛ సర్వేక్షణ్ రన్.. అదిరెన్...

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 30: మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 5కే రన్ అందిరింది. శనివారం ఉదయం 8:30 గంటలకు జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల (సర్కస్ గ్రౌండ్) మైదానం నుంచి నిర్వహించిన ఈ 5కే రన్‌లో దాదాపు 3 వేల మంది పాల్గొన్నారు. మైదానంలో పాల్గొన్న వారందరికీ ముందుగా ఎరోబిక్స్ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ బెలూన్లను ఎగురవేసి రన్‌ను ప్రారంభించారు. కొంతసేపు విద్యార్థులు, అధికారులతో కలిసి రన్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్, మున్సిపల్ కమిషనర్ కె శశాంక, కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం 5కె రన్‌లో విద్యార్థులు ఆర్‌అండ్‌బి వసతిగృహం, జైలు, రాజీవ్ చౌక్, అమరవీరుల స్థూపం, వన్‌టౌన్, బస్టాండ్‌ల మీదుగా తెలంగాణ చౌక్ నుంచి తిరిగి ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరింది.

స్వచ్ఛతే మన మతం..

● మంత్రి ఈటల రాజేందర్

స్వచ్ఛతే మన మతం, మన ఆరోగ్యం అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 5కే రన్‌ను ప్రారంభించిన ఆయన మాట్లాడారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడేయవద్దని ఆయన సూచించారు. నగరాన్ని శుభ్రంగా ఉంచాలని, తద్వారా ఆరోగ్య కరీంనగర్ సాధ్యమవుతుందన్నారు. స్వచ్ఛ కరీంనగర్ నిర్మాణానికి ఎన్ని నిధులవసరమైన అందిస్తామన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ మనం శుభ్రంగా ఉంటూ మన చుట్టు పక్కల వారిని శుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులను అందజేశారు.



రన్‌లో పాల్గొన్న మంత్రి ఈటల, ఎమ్మెల్యే గంగుల, తదితరులు